నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శనివారం 25 నవంబర్ 2023 : పేజీలు 12

## ఘనంగా అలీ మురద్ సాహెబ్ దర్గా గంధం



**కడప మేజర్ న్యూస్:** కడప నగరంలో రవీంద్ర నగర్ లో హజరత్ సైజు అలీ మురాజ్ సాహెబ్ గంధం దర్గా ముతవల్లి హజరత్ తాహిరుల్లా ఖాద్రి ఇంటి దగ్గర నుంచి గంధం ఫకీర్లతో బయలుదేరి అలీమ్ రాజ్ సాహెబ్ సమాధి దగ్గరికి చేరుకుని ఆయనకు పూల చాదర్ మరియు గంధం సమర్పించారు. సమాధి దగ్గర పూరకాలం పేర్లు సలాం చదివి ఫాతిహా చేశారు. ఫకీర్లు సలాం చదివారు మరియు కొంతమంది శిష్యులు నాతే షరీఫ్ చదివారు ఆ తర్వాత అక్కడ ముత్తవల్లి ఆయన తండ్రి అయిన సయ్యశా నజరుల్లా బాషా ఖాద్రీ సమాధి దగ్గరికి వెళ్లి ఆయనకు పూల చాదర్ సమర్పించి ఫాతిహా సలాం చదివారు. ఈ గ్రంథంలో 40 ఒకటో ఇంచార్జ్ జమాల్ వలి మత పెద్దలు హుస్సేనీ భాషా షామిరి మగ్దూం బుఖారి మహమ్మద్ మిగతా 2లో

### సంక్షేమ పథకాలు కొనసాగాలంటే
## మళ్లీ జగనే సీఎంగా రావాలి




**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తొలగించేందుకు సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మరోసారి సీఎంగా జగన్ నే ఎన్నుకోవాలని నియోజకవర్గం మరింత అభివృద్ధి శాసనసభ్యులు రాచమల్లతోనే సాధ్యమని మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీదేవి నాగరాజు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డులో వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు 5వ వార్డు వైసిపి ఇంచార్జి కామిశెట్టి రవితేజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక సమాజం అసమానతలు తొలగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందన్నారు. భవిష్యత్తులో తిరిగి సంక్షేమ పథకాలు అమలు కావాలంటే రాబోయే ఎన్నికలలో సీఎంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని స్థానిక ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో మిగతా 2లో

### యువ ఓటర్ల నమోదుకు
# ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**-రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్‌కుమార్ మీనా**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన అన్ని ఫామ్స్ పెండింగ్ లేకుండా వెంటనే క్లియర్ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాలకు కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ఓటర్ల నమోదు, ముసాయిదా జాబితాలో ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఎపిక్ కార్డుల ప్రింటింగ్, పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ గిరీష పిఎస్, కె.ఆర్. ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, డిఆర్ఓ సత్యనారాయణ, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా



మాట్లాడుతూ ఓటరు జాబితాకు సంబంధించి పెండింగ్ లో వున్న అన్ని దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జెండర్ రేషియో, జంక్ క్యారెక్టర్స్, 10 కంటే ఎక్కువ ఓట్లు వుండి పెండింగ్ లో ఉన్న వాటికి సంబంధించి ఇంటింటి సర్వేలో పూర్తిస్థాయి మిగతా 2లో

# జడ్పీ హైస్కూల్లో కీచక టీచర్లు..

- విద్యాబుద్ధులు నేర్పాల్చిన గురువులే బాలికల్ని లైంగికంగా వేధింపులు..
- తప్పులు చేస్తున్న ఉపాధ్యాయులకు అండగా మారిన యూనియన్లు..
- వ్యవహారం వెలుగులోకి రాకుండా రాజకీయనేతలు, పోలీసులతో పైరవీలు..
- ఒకే స్కూల్లో నెల రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థినీలపై లైంగిక దాడి..
- డిఈఓలు తూతూ మంత్రంగా దర్యాప్తు చేసి క్షేత్రస్థాయిలోనే కేసు తప్పుదోవ పట్టిస్తున్న వైనం..
- కేసులను తారు మారు చేస్తున్న డిఈఓలపై చర్యలు సూన్యం..
- ఘటనలపై బాదితులు పోలీసులకు ఫిర్యాదు చేసినా జరగని న్యాయం..
- అమ్మాయిల తరపున ఫిర్యాదు చేయడానికి మొగ్గు చూపడం లేదని ముందుగానే వంతపాడేస్తున్న పోలీసులు..
- సామాన్యులకు న్యాయం జరగక నీరు గారు తున్న కేసులు...
- ఘటనపై విచారణ చేసి టీచర్ గోపీనాథను సస్పెండ్ చేసిన డీఈవో.....



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ శ్రీరాం పురుషోత్తం

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువులే వంకర బుద్ధితో అందంగా కనిపించే అమ్మాయిలపై కన్నేస్తున్నారు. చదువులు నేర్పించే సమయంలో నయానో భయానో దగ్గరకు చేర్చుకుని లొంగదీసుకోవడమే కాకుండా లైంగిక దాడులకు పాల్పడుతున్నారు. కొన్ని వెలుగులోకి వచ్చిన మరి కొన్ని ఘటనలు వెలుగులోకి రావడం లేదు. ఈకోవలోనే మదనపల్లి జెడ్పి స్కూల్లో విద్యార్థినిలను లైంగిక వేధింపులకు గురిచేయడమే కాకుండా లైంగిక దాడికి పాల్పడిన ఘటన, పంచాయితీలు అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుల ఉదంతం తీవ్ర కలకలం రేపుతోంది. విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సుధాకర్ రెడ్డి, గోపినాథ్ అనే ఇద్దరు ఉపాధ్యాయుల వంకర బుద్ధి పై డిఇఓ, మిగతా 2లో

## ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించండి

**- జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్...**

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. శుక్రవారం బి. కొత్తకోట ఎంపీడీవో కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను జేసీ స్వీకరించారు. అందులో బి. కొత్తకోట పెయింటర్స్ కాలనీలో భూకబ్జాలపై సీపీఐ నాయకులు ఫిర్యాదు చేశారు. అలాగే రెవెన్యూ, పంచాయతీరాజ్, పలు శాఖల నుంచి సమస్యల పై ఫిర్యాదులు అందాయి. వీటిని వెంటనే ఆయా శాఖల అధికారులు పరిష్కరించాలని జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లా అధికారులతో పాటు బి. కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ మనోహర్, ఎంపీడీవో శంకరయ్య, తహసీల్దార్ రఫిక్ అహ్మద్, ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జడ్పిటిసి రామచంద్ర, పలు శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గడపగడప ప్రోగ్రాం విజయవంతం



**కాశినాయన మేజర్ న్యూస్:** కాశినాయన మండలం, రంపాడు పంచాయతీ, పాపిరెడ్డి పల్లె, సచివాలయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మన డా.దాసరి సుధ ,ఆదిత్యనాథ్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల కన్వీనర్,మండల నాయకుల పాల్గొని ప్రజా సమస్యలను అడిగి,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలోమండల స్తాయి, సచివాలయ స్తాయి అధికారులు ,వలంటీర్లు పాల్గొన్నారు. అంతేకాకుండా బడుగు బలహీనవర్గాల వారికి ప్రజలందరికీ కూడా ప్రభుత్వం న్యాయం చేసే విధంగా చూసుకుంటామని ప్రజలందరికీ కూడా భరోసా ఇవ్వడం జరిగింది.

## వ్యవసాయ ఇన్చార్జి అసిస్టెంట్ డైరెక్టర్గా నరసింహారెడ్డి



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:**పులివెందుల డివిజన్ పరిధిలో వ్యవసాయ ఇంచార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్గా ఏవి నరసింహారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల డివిజన్ పరిధిలోని ఐదు మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో ఇంచార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వాటిలో భాగంగా వ్యవసాయ విధానాల గురించి పి యం కిసాన్ రవి ఈక్రాప్ బుకింగ్ ఆర్.బి కేలలో వైయస్సార్ యాప్ అటెండెన్స్ మరియు ల్యాబ్ లో శాంపుల్ టార్గెట్స్ అచివ్మెంట్స్ తదితర విషయాలపై అధికారులతో చర్చిస్తూ ప్రభుత్వ లక్ష్యాలను నెరవేరుస్తూ రైతాంగానికి అవసరమైనటువంటి సమాచారాన్ని అందించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, పులివెందుల వ్యవసాయ శాఖ అధికారి నాగలక్ష్మి మరియు లింగాల వేముల, వేంపల్లి ,చక్రాయ పేట, వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ ఉత్తుత్తి హామీలు ఎందుకు? : పంతగాని



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రతి జీవోకు ఒక మార్గం ఉందని ,అయితే జీవోలు తెచ్చిన నియోజకవర్గంలో ఎక్కడ ప్రారంభోత్సవ పనులు జరగనేలేదని రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ నాయకులు పంతగా నరసింహ ప్రసాద్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో ప్రత్యేక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీవోలు తెస్తున్నారు పనులు ప్రారంభించేది ఎప్పుడు అని, రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకు కొత్త పూలు చెవులలో పెట్టిస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా 215 కోట్లతో సోమశిల బ్యాక్ వాటర్ ద్వారా చిట్వేలికి తెస్తామని చెప్పడం, దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లకు పూలు టెంకాయలను తానే ఇస్తానని, కాంట్రాక్టర్లు విసిగిపోతున్నారని వారి కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని తానే పూజా కార్యక్రమాలకు టెంకాయలు పూలు ఇస్తామని అన్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో పూజలు తప్ప ప్రారంభాలు లేవని ఈ విషయాన్ని రైల్వేకోడూరు ప్రజలు క్షుణ్ణంగా తెలుసుకున్నారని ఆయన అన్నారు. ఎన్ని సార్లు గెలిచిన కోడూరు శాసనసభ్యునికి ఇక సెలవు పలుకుతారని ఆయన అన్నారు .అనంతరం కోడూరు నియోజకవర్గ ప్రజలు మోసపోతున్నారని, చెవిలో పూలు పెట్టుకొని బల్లపై టెంకాయలు పెట్టుకుని రండి కాంట్రాక్టర్లు రండి కాంట్రాక్టర్లు రండి అంటూ పిలుపునిచ్చారు.

## అసాంఘిక శక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలపాలి: సీఐ



**సిద్దవటం మేజర్ న్యూస్:**అసాంఘిక శక్తుల సమాచారాన్ని ప్రజలు పోలీసులకు తెలపాలని ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు తెలిపారు. మండలకేంద్రమైన సిద్ధవటంలో శుక్రవారం విజుబుల్ పోలీస్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు ఎన్నికల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందుగానే గ్రామాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అంతేగాకుండ వాహనాలను తనిఖీ చేసి వాహనాలకు సంభందించిన రికార్డులను, డ్రైవింగ్ లైసెన్స్ ను తనిఖీ చేశామన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్, కారు డ్రైవర్ కు సీట్ బెల్టు తప్పనిసరి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శివ ప్రసాద్ రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

**సిద్దవటం మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన సిద్దవటం జడ్పీ హైస్కూల్ విద్యార్థి పి. గణేష్ జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికయినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు, ఫిజికల్ డైరెక్టర్ రెడ్డమ్మ తెలిపారు. నవంబర్ 19 నుంచి 21 వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పి.గణేష్ రాణించి ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయిలో పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ శంకరయ్య, పాఠశాల అసిస్టెంట్ రామలింగరాజు, వెంకటసుబ్బమ్మ లు విద్యార్థిని పాఠశాలలో శుక్రవారం అభినందించారు.

# మళ్లీ జగనే సీఎంగా రావాలి

**(మొదటి పేజీ తరువాయి)**ఒక 5వ వార్డుకే సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు నేరుగా 22 కోట్ల 66 లక్షల 419 రూపాయలు లబ్ధి చేకూరగా స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలో 87 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. భవిష్యత్తులో మరింత సంక్షేమం అభివృద్ధి కావాలంటే రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తిరిగి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యేగా రాచమల్ల శివప్రసాద్ రెడ్డిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు అనంతరం చైర్పర్సన్ జింకా విజయలక్ష్మి వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి తో కలిసి ఆమె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ పోలీస్ కంప్లైంట్ సభ్యులు కాకర్ల నాగేశేషా రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి కౌన్సిలర్లు కమాల్ భాష ఇర్ఫాన్ భాష మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ వైసిపి నాయకులు మీగడ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అలీ మురద్ సాహెబ్ దర్గా గంధం

**(మొదటి పేజీ తరువాయి)**పాషా బుఖారి మరియు మౌలానా జుబేర్ మొహిద్దిన్ హసనీ ఖాదిరి, ఆఫీస్ ఉజ్జర్ మొహిద్దిన్, అలీమ్ మురాది, ఇతర నాయకులు శిష్యులు పాల్గొన్నారు



## యువ ఓటర్ల నమోదుకుప్రత్యేక చర్యలు చేపట్టాలి




**(మొదటి పేజీ తరువాయి)**విచారణ చేపట్టి ఓటర్ల జాబితా సవరించాలన్నారు.18 సంవత్సరాలు పూర్తయిన వారందరికీ ఓటు హక్కు కల్పించే విధంగా ఆయా జిల్లాలలోని అన్ని కళాశాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలన్నారు. తహసీల్దారులు, బిఎల్వోలు ఓటు హక్కు గురించి, ఓటు యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అర్హులందరిని ఎన్రోల్మెంట్ చేయించాలన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ఒకే రకమైన ఫోటోలు, ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి మారిపోయినవి, మృతులు, ఒక ఇంటి నెంబర్ పై 10 కంటే ఎక్కువ ఓట్లు, ఒకే వ్యక్తి పేరున రెండు మూడు అంతకన్నా ఎక్కువ ఓట్లు ఉండడం లాంటి సిమిలర్ ఓట్ల తొలగింపునకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. జిల్లాలో డుప్లికెట్ ఓటర్లు, ఇతర ప్రదేశాలకు వలస పోయిన వారు, మరణించిన వారు, కొత్తగా వివాహం అయ్యి వేరే ఊళ్లకు వెళ్లిన వారు, పునరావృతం అయిన పేర్లు వంటి తొలగింపుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ఫారమ్ 6 ఫారమ్-7, ఫారమ్-8 ల పెండిన్సిలు, అన్ ప్రాసెస్డ్ అప్లికేషన్లను ఎప్పటికప్పుడు పూర్తి చేసి అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. ఫిర్యాదులు వచ్చిన అప్లికేషన్లపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించడం జరుగుతోందన్నారు. ముసాయిదా జాబితాలో ఓటర్ల చేర్పులు, తొలగింపులను సూక్ష్మ దృష్టితో పరిశీలించి ఓటర్ల సవరణ జాబితాను రూపొందిస్తున్నామన్నారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తుల స్థితి, ఓటర్ల జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి,రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఎపిక్ కార్డుల ప్రింటింగ్ వంటి అంశాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లాలో యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి 18-19 సంవత్సరాలు ఉన్న వారందరి ఓటరుగా నమోదు చేయించుకోవడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఎన్నికల నిర్వహణ అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను విధులను సక్రమంగా నిర్వర్తిస్తే రాబోవు ఎన్నికలను సమర్థవంతంగాప్రశాంతంగా నిర్వహించుకోవచ్చునని అధికారులందరూ సమన్వయంతో పనిచేసి వచ్చే సాధారణ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేయాలని కలెక్టర్ వారికి సూచించారు.

## 29న భక్తులు సమర్పించిన వస్తువులకువేలంపాట

**రాజుపాళెం మేజర్ న్యూస్:** స్వామి అమ్మవార్లకు భక్తులు సమర్పించిన వస్తువులతోపాటు కొబ్బరి చిప్పలు టెంకాయ అంగడి నిర్వహణకు ఈనెల 29న బుధవారం వేలంపాట నిర్వహిస్తున్నట్లు వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బి.వి నరసయ్య తెలిపారు పెసర బేడలతో కూడిన బియ్యం, పంచలు, పెద్ద పంచలు అమ్మవారికి సమర్పించిన చీరలను వేలంపాట నిర్వహిస్తామన్నారు ఈ వేలంలో పాల్గొనే వారు రూ1,000 చెల్లించి పాల్గొనాలన్నారు అదే రోజు దేవస్థానం ఆవరణంలో టెంకాయలు అంగడి పెట్టుకునేందుకు నిర్వహించే వేలం పాటలో రూ 50,000వేలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలన్నారు అలాగే కొబ్బరి చిప్పలు పోగు చేసుకునేందుకు నిర్వహించే వేలంపాటకు కూడా రూ 10,000 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు ఈ వేలం పాటలో అధిక మొత్తం పాట పాడిన పాటాదారులకు ఏడాది పాటు టెంకాయ అంగడి కొబ్బరి చిప్పలు పోగు చేసుకోవచ్చని తెలిపారు.

## పులివెందుల అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి సమీక్ష

**పులివెందుల మేజర్ న్యూస్:** పాడా ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి కార్యాలయంలో శుక్రవారం సీఎం శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ జవహర్ రెడ్డి, కడప ఎంపీ శ్రీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణ బాబు, కడప కలెక్టర్ శ్రీ విజయరామరాజు, ప్రణాళికా విభాగం కార్యదర్శి శ్రీ గిరిజాశంకర్ , ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ సత్యనారాయణ, పాడా ఓఎస్డీ శ్రీ అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పులివెందులలో మెడికల్ కళాశాలతో సహా వివిధ అభివృద్ధి పనులు, అలాగే సింహాద్రిపురం, వేంపల్లి మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని అన్నారు. నిర్ణయించిన పనులన్నిటిని డిసెంబర్ లోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.



## జడ్పీ హైస్కూల్లో కీచక టీచర్లు..

**(మొదటి పేజీ తరువాయి)**డివైఈఓలకు, పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు గానీ కేసులు గానీ నమోదు కాలేదు. కేసు విచారణ దర్యాప్తు పేరుతో మరుగున పడేస్తున్నారు. అమ్మాయి తల్లిదండ్రులు స్కూల్ హెడ్మాస్టర్ సుబ్బారెడ్డికి ఫిర్యాదు చేయడంతో గురువారం సంబంధిత ఉపాధ్యాయులపై జిల్లా విద్యాశాఖ అధికారి, ఉప విద్యాశాఖ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. జడ్పీ హైస్కూల్ ఒక్కటే కాదు, పట్టణంలో ఉన్న పలు పాఠశాలల్లో విద్యార్థినిల పట్ల ఉపాధ్యాయులు లైంగిక వేధింపులు, అసభ్య ప్రవర్తనలు కోకొల్లలు వున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని వీటిపై హెచ్ ఎం, ఉపాధ్యాయులు బాధ్యత వహించాల్సి ఉంది. అంతేకాకుండా ఇకపై ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉండగా శుక్రవారం డీఈవో శ్రీరామ్ పురుషోత్తం జడ్పీ హైస్కూల్లోని ఉపాధ్యాయులను అధ్యాపకురాలను విద్యార్థులను విచారించారు. పిడి గోపీనాథ్ విద్యార్థులను లైంగిక వేధింపులు అసభ్యకరంగా ప్రవర్తించడం వంటివి చేశాడని తేలడంతో అతన్ని సస్పెండ్ చేస్తున్నట్లు మీడియాకు తెలిపారు. తదిపరిచర్లకు విద్యార్థిని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే కఠినమైన చర్యలు కూడా ఉంటాయని తెలిపారు

# జగన్ తోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం



**సిద్దవటం మేజర్ న్యూస్:** మహిళా సాధికారత, సంక్షేమాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తోనే సాధ్యమవుతుందని జెడ్పీటీసీ ఉపాసి శ్రీకాంత్ రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ సింగం నీలకంఠారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏకుల రాజేశ్వరిరెడ్డి లు అన్నారు. మండలంలోని పెద్దపల్లి గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం సాయంత్రం స్థానిక సర్పంచ్ తుర్రా చిన్నక్క అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు సంక్షేమ పథకాల బోర్డును, వైసీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అప్పుడే ప్రజలు సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉంటారన్నారు. అనతరం జగనన్నే ఎందుకు కావాలంటే కిట్లను వాలంటీర్లుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కె.వి. సుబ్బయ్య, ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, పిడుగు సుబ్బారెడ్డి, రైతు మిత్ర ఏకుల రామచంద్రా రెడ్డి, మిట్టపల్లికి చెందిన కాడే వెంకట సుబ్బయ్య, కాడే శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ సమేత ఆంజనేయ స్వాముల ఉత్సవ విగ్రహాలకు విరాళం



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నెపాడు గ్రామం వడ్డేపల్లి నందు నూతనంగా నిర్మిస్తున్న సీతారాముల ఆలయానికి సీత రామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలకు దిన్నెపాటి హరినాథ్ రెడ్డి 52 వేల రూపాయలు నగదు లక్కిరెడ్డిపల్లి మాజీ శాసనసభ సభ్యుడు గడికోట మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ వడ్డేపల్లిలో ఒక పెద్ద సీతారాముల ఆలయ నిర్మాణం చేపట్టడం గొప్ప విషయం అని అందులో ఉత్సవ విగ్రహాలకు తమ వంతు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి ఆలయాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుబ్బరాయుడు, గజేంద్ర రెడ్డి, సుబ్బరాయుడు, రామాంజనేయులు, వెంకటరమణ, నారాయణ, సుబ్బరాయుడు, మదన తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ పార్టీ జెండా ఆవిష్కరణ



**రాజుపాలెంమేజర్ న్యూస్:** ఏపీకి రెండోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందంటే ప్రస్తుతం జగనన్న అందించిన సంక్షేమ పథకాలన్నీ మళ్లీ పార్టీలకు అతీతంగా ప్రజలకు అందుతాయిని మండల వైసీపీ కన్వీనర్ గుద్దేటి రాజారాంరెడ్డి ఇంచార్జి ఎంపీపీ నారాయణ రెడ్డిలు అన్నారు. శుక్రవారం రాజుపాళెం మండలం అర్కటవేముల గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఆ గ్రామానికి చెందిన మండల వైసీపీ నాయకుడు సిద్ధి రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన అభివృద్ధి డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జగనన్న ప్రజలకు చెప్పిన మేరకు వారి సంక్షేమం కోసం అందించిన పథకాలను నేరుగా పెద్ద ఎత్తున లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు మళ్లీ ఈ సంక్షేమ పథకాలన్నీ ప్రజలు అందుకోవాలంటే మరో మారు జగనన్న ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరెడ్డి, ఉప ఎంపీపీ సుబ్బరత్నమ్మ, సచివాలయం కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి, మండల వైసీపీ నాయకులు గౌతమ్ రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వెంకటరామిరెడ్డి ,శివ శంకర్ రెడ్డి ఇంద్రసేనారెడ్డి ,వెంకటరెడ్డి, చిన్న సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి...

**- మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు..**

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని గూడుపల్లి పంచాయతీలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అదికారి శ్రీనివాసులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఫివర్ సర్వే యాంటీ లార్వా ఆపరేషన్ చేయాలని దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని. ఇంటి సమీపంలో మురుగునీరు లేకుండా పరిసరాలు పరిశుభ్రత ఉంచుకోవాలని,మంచి నీటి డ్రమ్ములు, పాత్రలపై మూతలు పెట్టాలని,దోమలు వృద్ధి నివారించాలని, డెంగ్యూ,చికున్ గున్నియా, మలేరియా జ్వారాలు ప్రబలకుండా జాగ్రత్త పడాలని ఇంటింటా దోమల లార్వా సర్వే చేయడం, దోమల లార్వా దశలోనే నాశనం చేయడంపైన అవగాహన కల్పించారు. నూతన గృహాలు నిర్మాణ దశలో ఉన్నందున, నీటి కొరత ఉన్నందున మూతలు లేని డ్రమ్ములందు ఎక్కువ రోజులు నీటి నిల్వ ఉన్న కారణంగా దోమలు వృద్ధి చెందుతున్న విషయం గుర్తించి ప్రజలు దోమలు మృతి చెందకుండా వారానికి ఒకరోజు శుక్రవారం డ్రై డే పాటించాలని వివరించారు. ఎలాంటి జబ్బులు జ్వరాలు ఉన్న మీ సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలని తెలియ జేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 2024 లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి




**పులివెందుల మేజర్ న్యూస్:** ప్రజలందరి అవసరాలు తెలుసుకుని వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అందిస్తున్నారని, మ్యానిఫెస్టల్ ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా తీరుస్తున్నారని అందుకే ఇలాంటి పాలన ప్రజలు మళ్లీ పొందాలంటే కచ్చితంగా ఈ రాష్ట్రానికి 2024 మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కావాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కు జగనన్న ఎందుకు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎస్.బి.ఐ కాలనీ సచివాలయం నందు సచివాలయంకు సంబంధించిన ప్రజలకు ఇప్పటి వరకు 34కోట్ల 84లక్షల98వేల 154 రూపాయల మొత్తం వెచ్చించి డిష్ ప్లే బోర్డ్ ఏర్పాటును పులివెందుల మున్సిపల్ ఇంచార్జి శ్రీ వై.ఎస్.మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా అనంతరం వై.ఎస్.విజయలక్ష్మి వీధి సర్కిల్లో పార్టీ జండాను ఎగురవేయడం జరిగింది.కౌన్సిలర్ కోడి రమణ, జె.సి.ఎస్ ఇంచార్జి చంద్రమౌళి, పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ,స్టేట్ సివిల్ సప్లిస్ డైరెక్టర్,పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి,వైస్ చైర్మన్ హాఫీజ్ జె.సి.ఎస్.ఇంచార్జ్ కిషోర్, కౌన్సిలర్లు లక్ష్మి భార్గవి, రామంజనమ్మ,ఖాదర్,కొండల్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్ రెడ్డి రసూల్ ,పద్మనాభరెడ్డి, వీరా రెడ్డి,మస్తాన్,కనక, రాయుడు,చందు,భరత్ డేనియల్ బాబు,జగదీష్, శ్రీరాములు,సంపత్, నాగరాజ,కో ఆప్షన్ చంద్రమౌళి,శేషయ్య గౌడ్ కన్వీనర్లు రమేష్,రాజేష్ నాయుడు,రాయలమ్మ సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, గృహసారదులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు కేసులకు తెలుగుదేశం శ్రేణులు భయపడవు

**- టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రతిచిన్న విషయానికి తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలపై కేసులు పెట్టడం అధికార పార్టీకి అలవాటైపోయిందని,తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తే లేదని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ స్పష్టం చేశారు. మంగళగిరి నియోజకవర్గంలో 2022లో ఒక అమ్మాయిని అత్యాచారం చేసిన సంఘటనలో సదరు అమ్మాయికి న్యాయం చేయాలని మదనపల్లె మార్కెట్ యార్డు ముందు నిరసన కార్యక్రమం చేయడంతో పోలీసులు తెలుగుదేశం నాయకులు,కార్యకర్తల మీద అక్రమంగా తప్పుడు కేసులు పెట్టి చార్జిసీటు వేశారన్నారు. ఈ కేసుకు సంబందించి శుక్రవారం యశస్విరాజ్,నీలకంఠ,సూదిళ్ల సుధాకర్,రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ తదితరులు కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గొప్పగా దిశా చట్టాన్ని అమలు చేస్తున్నామని చెప్తోందని,అయితే మంగళగిరిలో అత్యాచారానికి గురైన అమ్మాయికి న్యాయం చేసి దోషులను దిశా చట్టం కింద శిక్షించాలని నిరసన వ్యక్తం చేసినందుకు పోలీసులు కేసులు పెట్టడం దారుణమన్నారు. ఈ ప్రభుత్వంలో వాక్ స్వాతంత్రం లేకుండా నిరసనలు వ్యక్తం చేసే హక్కు కూడా లేకుండా రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. ఆ ధర్నాలో తాను లేకపోయిన పోలీసులు అక్రమ కేసులు బనాయించడం విడ్డూరంగా ఉందని ఆర్.జె.వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రశ్నించే గొంతును ఈ ప్రభుత్వం అణచివేయాలని చూస్తోందని విమర్శించారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో టిడిపి ప్రభంజనాన్ని అడ్డుకోలేరన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భవాని ప్రసాద్,మాజీ కౌన్సిలర్ పులి మహాలక్ష్మి,ఎం.ప్రభాకర్ తదితరులు ఉన్నారు. అనంతరం కోర్టు వద్దకు మదనపల్లి ఇంఛార్జి రమేష్ విచ్చేసి వారికి సంఘీభావం తెలిపారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు...

**తంబళ్లపల్లి,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో శుక్రవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూనియర్ సీవిల్ న్యాయమూర్తి ఉమర్ ఫరూక్, ఎస్ఈబి సిఐ మల్లికా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని, ప్రతి విద్యార్థికి లక్ష్యంగా ఉండాలన్నారు. లక్ష్యాన్ని నెరవేర్చుకునేందుకు కృషి చేయాలని, లక్ష్యసాధనలో ఎన్నిసార్లు విఫలమైనా మరో అవకాశం ఉందనే ఆశావాద దృక్పథంతో ఉండాలన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సహనాన్ని మించిన సంపద ఈ లోకంలో లేదన్నారు. విద్యార్థులు నేరాలకు దూరంగా ఉండాలని, తప్పు చేస్తే శిక్ష తప్పదనే వాస్తవాన్ని గ్రహించాలన్నారు. అనంతరం ములకలచెరువు ఎస్ఈబి సీఐ మల్లికా మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిరోధంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నిషేధిత మత్తుపదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల మత్తులో పడి జీవితాలు పాడుచేసుకోవద్దని, మత్తులో నేరాలు చేసి సమాజంలో నేరస్తులుగా మారవద్దని డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట ప్రకారం హెరాయిన్, కొకైన్,గంజాయి,నాటు సారా లాంటి,మత్తు పదార్థాలు వాడడంతో మనిషి మెదడుపై మత్తు ప్రభావంతో ఆలోచనా శక్తి నశించి యువత నేరాలు బాట పడుతున్నారన్నారు. కొందరు యువతని కావాలని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. అలాంటి చెడు దారుల్లో ఉండక సరైన మార్గంలో నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




**చిరుధాన్యాలతో ఎన్నో ఉపయోగాలు**

# రైతులకు మిల్లెట్ కేక్ తయారీపై శిక్షణ..

**కడప మేజర్ న్యూస్:** చిరుధాన్యాలు పండించడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని వాటి వల్ల మంచి పోషకాలతో కూడిన ఆహారాలను తయారు చేయవచ్చునని పులివెందులలోని ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ నజ్మా హాఫీజాఅన్నారు. ఊటుకూరు లోని ఏరువాక కేంద్రంలో శుక్రవారం మూడో రోజు జరిగిన చిరుధాన్యాల విలువ జోడింపు నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి ఆయన రిసోర్స్ పర్సన్ గా హాజరయ్యారు, ఈ సందర్భంగా శిక్షణలో యువ రైతులు మహిళా రైతులకు వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణలో భాగంగా మిల్లెట్ కేకు తయారీ విధానాన్ని చూపించారు. అనంతరం చిరుధాన్యాల ప్రాసెసింగ్ విధానం వాటికి అవసరమయ్యే యంత్ర పరికరాల లభ్యమయ్యే ప్రదేశాలు ఖర్చుల వివరాలను తెలిపారు, ఈ కార్యక్రమంలో డిపిడి ఆత్మ పద్మలత, విస్తీర్ణ శాస్త్రవేత్త రామలక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.



## నిష్కళంక దేశభక్తుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

### - మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** మొట్టమొదటి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 217 వ జయంతిని పురస్కరించుకుని, రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో, పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోగల వికలాంగుల కమ్యూనిటీ భవన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైఎస్ మనోహర్ రెడ్డి, పౌరసరఫరాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ హాలుగంగాధర్ రెడ్డితో కలిసి, ఉయ్యాలవాడ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి , పౌరసరఫరాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాసిరెడ్డి గంగాధర్ రెడ్డి, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ఆర్ సి డి ఎస్ కార్యవర్గ సభ్యులు చప్పిడి కృష్ణారెడ్డి , జగదీశ్వర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి , ఇరికిరెడ్డి వీరారెడ్డి, పద్మనాభ రెడ్డి, కౌన్సిలర్లు భార్గవి, లక్ష్మీ ప్రసన్న, ఓంశాంతి శివ, సాయి , సురేష్ రెడ్డి, శివమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ భారత స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** సిఫాయిల తిరుగుబాటుకు 10 ఏళ్లముందే ఆంగ్లేయుల దుష్టపాలనపై తిరుగుబాటు చేసి, వీరమరణం పొందిన ప్రప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. శుక్రవారం నరసింహరెడ్డి 217 వ జయంతిని ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ నరసింహరెడ్డి పోరాటపటిమ, వీరత్వం ప్రతి తెలుగువాడికి, భారతీయుడికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో.. ప్రజాస్వామ్య పద్ధతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుష్టపాలనపై పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు.

**మౌలానా ఆజాద్ అసలైన జాతీయవాది..**

భారతరత్న, దేశతొలి విద్యామంత్రి అబుల్ కలాం ఆజాద్ అసలైన జాతీయవాదని తులసిరెడ్డి అన్నారు. హిందూ-ముస్లిం ఐక్యత, కాంగ్రెస్ పార్టీ పటిష్టత, దేశస్వాతంత్ర్యం కోసం కృషిచేసిన మహనీయుడన్నారు.



ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అలాగే అంతర్జాతీయ రక్తదానం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరోగ్యవంతులైన స్త్రీ, పురుషులు రక్తదానం చేయడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా ఎంతోమందికి ప్రాణదాతలవుతారని తులసిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, బద్రీ, వినయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న భవనాలు తొలగించండి



**బద్వేల్ మేజర్ న్యూస్ :** గోపవరం మండలం ప్రాజెక్టు కాలనీ 1 లో శిథిలావస్థలో ఉన్న పురాతన భవనం పరిసరాలను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షులు తిరుపాల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపవరం ప్రాజెక్టు కాలనీ వన్ లో 50 సంవత్సరాల క్రితం జాయింట్ ఫార్మింగ్ సొసైటీ వాళ్లు ఈ ప్రాంత రైతులు ప్రజల సామా గ్రి అవసరాల కోసం ఈ భవనాలను నిర్మించారని ప్రస్తుతం ఈ భవనాలు శిథిలావస్థకు చేరాయని ఏ సమయంలో కూలిపోతాయన్న భయంతో ఈ ప్రాంతవాసులు ఉన్నారని ఈ పరిసరాలలో స్కూలు ఉండడంతో చిన్న పిల్లలు ఉన్నారని స్థానికులు భయపడుతున్నారని అలాగే పశువులు రాత్రులు అక్కడ స్థావరం ఏర్పాటు చేసుకొని ఉంటాయి గోడౌన్ కూలి పడిపోయే పరిస్థితిలో ఉంది కాబట్టి ఈ క్షణంలోనైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున సంబంధిత అధికారులు ప్రమాద నివారణకు వెంటనే తగు చర్యలు తీసుకొని ఆ గోడను తొలగించి గ్రామస్తులకు తోడ్పడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు " అనంతరం స్థానిక స్కూల్ టీచర్ సునీత మాట్లాడుతూ పిల్లలు బడికి పోవాలన్నా రావాలన్న ఇదే దారిలో రావాలని, రాబోయే కాలం వర్షాకాలం కావున గోడల నాని ఎప్పుడు పడుతుందో తెలియని పరిస్థితిలో ఉన్నామని పలుమార్లు అధికారులకు తెలియజేశామని ఫలితం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్య పరిష్కరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## డిజిటల్ అసిస్టెంట్ లేక రాజుగుంట సచివాలయ ప్రజలు ఇక్కట్లు

### -పలుమార్లు అధికారులకు తెలిపిన ఫలితం శూన్యం

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం గ్రామాల్లో సమస్యలు ప్రజలు తీర్చుకోవడానికి ప్రభుత్వం పరిపాలన వ్యవస్థను గ్రామస్థాయిలో తీసుకువచ్చింది అలాగే గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి దాదాపు అన్ని రకాల సేవలు సచివాలయంలోనే పొందాలని ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతోఏర్పాటు చేస్తే కొంతమంది ప్రభుత్వ అధికారుల పనితీరు వల్ల ప్రభుత్వానికి చాలా చెడ్డపేరు వస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు .ప్రభుత్వం ఏర్పడినప్పట నుండి రాజు గుంటలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు అయినది ఇన్చార్జిల పాలనతోనే అక్కడ జరగడం ప్రజల సమస్యలు తీర్చుకోవడానికి చాలా ఇబ్బందికరంగా మారుతుంది సచివాలయ వ్యవస్థకు వెన్నెముక లాంటి డిజిటల్ అసిస్టెంట్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఇన్చార్జిలుగా ఉండటం వల్ల సమస్యల పరిష్కారానికి కష్టతరంగా ఉంది డిజిటల్ అసిస్టెంట్ గత కొన్ని రోజుల నుంచిసచివాలయానికి రాకపోవడం వల్ల రాజు కుంట పంచాయతీ ప్రజలు ఎలాంటి సర్టిఫికెట్ కావాలన్నా బయట సచివాలయాలకు వెళ్లి అక్కడ చేపించుకుండే దుస్థితి ఏర్పడినది ముఖ్యంగా డిజిటల్ అసిస్టెంట్ దగ్గర ఏదైనా పని కావాలి అంటే వేరే సచివాలయానికి వెళ్లి అక్కడ పని చేయించుకుంటున్నారు. విధి తమకు చాలా ఇబ్బందిగా ఉందని వారు ఒకింత ఆందోళన




ఆవేశం ఆక్రోషం తెలియపరుస్తున్నారు ఏది ఏమైనప్పటికీ ఉన్నత అధికారులు సచివాలయా నికి పలుమార్లు ఆదేశాలిచ్చిన ఫలితం కనబడడం లేదు ఉన్నత అధికారులు స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేకంగా జోక్యం చేసుకొని ఉన్న డిజిటల్ అసిస్టెంట్ అయినా వారానికి రెండు రోజులు తమ సచివాలయానికి వచ్చే విధంగా వారికి ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు సంబంధిత అధికారిని వివరణ అడగగా సాంకేతిక సమస్యల వల్ల ఆ గ్రామపంచాయతీలో సరిగా నెట్టు రానందువల్ల తను పోలేదని అంటున్నారనికచ్చితంగా ఇంచార్జిగా ఉన్న డిజిటల్ అసిస్టెంట్ రెగ్యులర్ దగ్గర మూడు రోజులు మిగతా రోజులు ఇన్చార్జి సచివాలయానికి వెళ్లి విధంగా ఆదేశాలు ఇచ్చి కచ్చితంగా డిజిటల్ అసిస్టెంట్ వెళ్లే దానికి ప్రయత్నం చేస్తామని తెలియ చేసారు.

## శివానగర్ సచివాలయ పరిధిలో 22కోట్లతో ప్రజలకు లబ్ధి

**బద్వేల్ మేజర్ న్యూస్ :**ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలతోనే. రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, పి ఆర్ ఆర్ డి ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డిలుపేర్కొన్నారు.. కడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని శివానగర్ సచివాలయంలో శుక్రవారం ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని మున్సిపల్ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి ఈగ యధారెడ్డి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, పి ఆర్ ఆర్ డి ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేకూర్చే లాగా ఉన్నాయని, ప్రతి ఒక్కరు వైసిపి ప్రభుత్వం పాలనలో లబ్ధి పొందిన వారేనన్నారు. ఆయన ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ గడప వద్దకే సంక్షేమ పథకాలను తెచ్చిపెడుతున్నారని, ఈ పథకాలని వాలంటీర్లు వైసీపీ నాయకుల ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చేలా వారు బాధ్యత వహిస్తున్నారన్నారు. బద్వేల్ మున్సిపాలిటీ శివానగర్ సచివాలయ పరిధిలోని 22కోట్ల నిధులతో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందారున్నారు. 12 కోట్ల రూపాయలు డైరెక్టర్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ కింద లబ్ధి పొందితే, 9 కోట్ల రూపాయలు నాన్ డిపీడీ కింద నిధులను ఈ సచివాలయ పరిధిలో ప్రజలకు లబ్ధి చేకూరేల జరిగిందన్నారు.




తొలిత ఆ సచివాలయం పరిధిలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల జాబితాను విడుదల చేశారు. ఇప్పటివరకు ఏ పథకం ద్వారా ఎంత లబ్ధిచేకూరింది అన్న వివరాలన్నీ ఆ జాబితాలో క్షుణ్ణంగా ఉన్నాయి. అనంతరం వైయస్ఆర్ పార్టీ జెండాను స్థానిక నేతలతో కలిసి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, ఏసియన్ న్యూస్ అధినేత రాగి మాను ప్రతాప్ కుమార్, జేఏసీ కన్వీనర్ యద్దారెడ్డి, కౌన్సిలర్లు మౌలాలి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ముఖ్య నేతలు కార్యకర్తలు, సచివాలయ అధికారులు, వార్డు వాలంటీర్లు, గృహసారథులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## అయోధ్య రామ అక్షింతల శోభాయాత్ర

**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు పట్టణ ,మండల పరిసర గ్రామాల హిందూ బంధువులందరికీ ఆహ్వానము మేరకు శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్రభవ్యమయిన అయోధ్య రామ మందిర నిర్మాణము పూర్తి అయి జనవరి 22 తారీకున జగజ్జేయమానంగా జరగబోవు శ్రీరామచంద్రుని యొక్క ప్రతిష్టా మహోత్సవం పురస్కరించుకొని అఖండ భారతదేశంలోని ప్రతి హిందూ కుటుంబానికి అయోధ్య నుండి పంపబడిన అక్షింతలు అందించాలని అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆలోచన ప్రకారంగా మైదుకూరు లోని ప్రొద్దుటూరు రోడ్ లో ఉన్నటువంటి బైపాస్ నుండి శ్రీ అయోధ్య రామ అక్షింతల శోభాయాత్ర ప్రారంభించడం జరిగింది. కాషాయ ధ్వజాలతో పవిత్రా అక్షింతలతో పురవీధుల్లో శ్రీరామ నామం పలుకుతూ రావడం జరిగింది. మైదుకూరు పట్టణ మండలము పరిది గ్రామాలలోని ప్రతి హిందూ కుటుంబాలకు పంపిణీ జరగబోయే శ్రీరామ అక్షింతలు వచ్చు శుభ సందర్భంలో మేళతాళాలతో భజన బృందాల హరినామ సంకీర్తనలతో శోభాయాత్ర లో అందరూ పాల్గొనడం జరిగింది. శుక్రవారము. సాయంత్రం 4 :30 నిమి" ప్రారంభము. శోభాయాత్ర ప్రొద్దుటూరు రోడ్డు నందలి ఎస్ సి ఎస్ ఆర్ కళ్యాణమండపం నుండి నాలుగు రోడ్ల ప్రధాన కూడలి ద్వారా శ్రీరామ్ నగర్ లోని శ్రీ కోదండ రామాలయం వరకు శోభయాత్ర నిర్వహించారు. మన భావి తరాలకు గొప్ప చరిత్రగా చెప్పే అయోధ్య రామ మందిర నిర్మాణ సమర్పణ అభియాన్ మహోత్సవం నందు విశేషంగా పాల్గొన్న మనం ఈ మహోత్సవం కూడా మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి హిందూ బంధువు కుటుంబముతో సంప్రదాయ వస్త్రధారణతో పాల్గొని ఆ శ్రీరామచంద్రుని కృపా కటాక్షాలు పొందడం జరిగింది. 21 రోజులు పూజ నిర్వహించి ఆ తర్వాత అయోధ్య రామ మందిరం అక్షింతలు వితరణ జరుగుతుందని ఆలయ ప్రాంగణం నుండి తెలపడం జరిగింది.






# మానవత్వమే సర్వమత సారాంశం

## పెద్దదర్గా ఉరుసు మహోత్సవాలను.. విజయవంతం చేయండి

**కడప, మేజర్ న్యూస్ :** మానవత్వమే సర్వమత సారశం అని చాటి చెప్పిన హజరత్ సూఫీ సర్ మస్త్ సాని చిల్లాకష్ ఖ్వాజా ఆరిఫుల్లా మొహమ్మద్ మహమ్మద్ హుస్సేన్ ఖాదిరి గురువు జ్ఞాపకార్థం ప్రతి ఏడాది లాగే ఈ నెల 25 నుండి డిసెంబర్ 1 వ తేదీ వరకు జరగనున్న "అమీన్ పీర్ దర్గా" ఉరుసు ఉత్సవాలను కులమతాలకు అతీతంగా.. కలిసికట్టుగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం స్థానిక అమీన్ పీర్ దర్గా లోని ముషాయిరా హాల్ నందు అమీన్ పీర్ దర్గా ఉత్సవాలపై.. అమీన్ పీర్ దర్గా కమిటీ సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు మాట్లాడుతూ శతాబ్దాల నాటి చరిత్ర కలిగిన ప్రఖ్యాత అమీన్ పీర్ దర్గా ఉత్సవాలను.. మత సామరస్యాన్ని ప్రతిబింబించేలా. ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ముందస్తు ప్రణాళికతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. అందుకోసం అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా) కమిటీ సభ్యులు, జిల్లా యంత్రాంగం అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. మతమరస్యానికి ప్రతీక అయిన అమీన్ పీర్ దర్గాను.. కుల మతాలకు అతీతంగా అందరూ భాగస్వాములై ఉత్సవాల్లో పాల్గొనడం ఇక్కడి ఆన వాయితీ అన్నారు. అమీన్ పీర్ దర్గా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కూడా భాగస్వామ్యం అయ్యేందుకు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగిందన్నారు. నగర పాలక సంస్థ వారి సహకారంతో.. పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమలను చేపట్టడం జరుగుతోంద న్నారు. ఉరుసు ఉత్సవ ఏర్పాట్లనుఒక్కొశాఖజిల్లా అధికారుల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఉరుసు మహోత్స వాలలో బాగంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన దర్గా కమిటీ సమావేశ తీర్మానం మేరకుఈనెల27వతేదీన కడప నగరంలో పాఠశాలకు స్థానిక సెలవుగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటించినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు.

**ఉరుసు కార్యక్రమాలు మొదటి రోజు : బిస్తర్ కార్యక్రమం** 25-11-2023 వ తేది ఉదయం 8 గంటలకు సర్ గిరోలు, షఖీర్లు, ఊరేగింపుతో దర్గా షరీఫ్‌నకు విచ్చేసి బిస్తర్ కార్యక్రమం జరుపుదురు.

**రెండవ రోజు : గంధ మహోత్సవ కార్యక్రమం** 26-11-2023 వ తేదీ ఉదయం.. దర్గా నుండి బాదుల్లా సాహెబ్ మకాన్ వరకు ఫకీర్ల ఊరేగింపు మరియు రాత్రి 10 గం. పీఠాధిపతి గంధం చదివింపులు ఇచ్చెదరు.

**మూడవ రోజు : ఉరుసు సుమహోత్సవము** 27-11-2023 వ తేదీ సా.ఎ6 గం లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున చాదర్ సమర్పణ,ఖవ్వాలీ మొదలైన పవిత్ర పుణ్య కార్యక్రమాలు మరియు ఉరుసు సుమహోత్సవం.

**నాల్గవ రోజు : ప్రముఖ ఉర్దూ కవులతో కవిసమ్మేళనం (ముషాయిరా)** 28-11-2023 వ తేదీ తహలీల్ ఫాతేహా ఉత్సవంలో భాగంగా.. ప్రసాద సమర్పణ, ఖురాన్ పఠనం, రాత్రి ప్రముఖ ఉర్దూ కవులతో కవిసమ్మేళనం (ముషాయిరా) జరుగుతుంది.

**ఐదవ రోజు : ఖవ్వాలీ కార్యక్రమం** 29-11-2023 వ తేదీ రాత్రి 10గంటల నుండి తెల్లవారి 3 గంటల వరకు సమాఖానీ సజ్జాదనషీన్ (పీఠాధిపతి) వారి ఆధ్వర్యంలో ఖవ్వాలీ కార్యక్రమం మరియు జులుస్(మెరవణి ) జరుగును.

**ఆరవ రోజు : హాజరత్ మస్తాన్ స్వామివారి దర్శనం** 30-11-2023 వ తేదీ ఫకీర్లతో పీఠాధిపతి వాటర్ గండి వద్ద హజరత్ వారికి చదివింపులు. మద్యాహ్నం అన్న ప్రసాద కార్యక్రమం, రాత్రి 10 గం జులుస్ (మెరవణి ) కార్యక్రమం మొదలగును.

**చివరి రోజు : ఫకీర్ల సంఘాలకు జర్రా ప్రసాదించుట** 01-12-2023 వ తేదీ ఫకీర్ల సంఘాలకు జర్రా ప్రసాదం, దస్సాకి ఆవాజ్, పండితులు,విద్వాంసులు, యాత్రికులు పీఠాధిపతి అనుమతితో భక్తుల తిరుగు ప్రయాణం గావింతురు. ఈ కార్యక్రమంలో పెద్ద దర్గా కమిటీ సభ్యులు, నిర్వాహకులు,శిష్య కోటి బృందం,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌తోనే సుపరిపాలన సాధ్యం : ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్




**చెన్నూరు మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సుపరిపాలన సాధ్యమని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అన్నారు. మండలంలోని చెన్నూరు 1వ సచివాలయ పరిధిలో టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని వైసీపీ నాయకులతో కలిసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. నాలుగున్నరేళ్లలో మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హయాంలో తనవారికి మాత్రమే సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత చంద్రబాబుదన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కులం మతం పార్టీలను చూడకుండా అర్హులైతే చాలు సంక్షేమ పథకాలు అందించారన్నారు. కాబట్టి సంక్షేమం అందించడంలో ప్రజలు గత ప్రభుత్వానికి జగన్ ప్రభుత్వానికి వ్యత్యాసం గమనించాలని సూచించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మేలు జరిగితేనేవచ్చేఎన్నికల్లోజగన్మోహన్ రెడ్డి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం చెన్నూరు పంచాయతీలో వైసీపీ అధికారంలోకి వచ్చిన నుంచి నేటి వరకూ చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వివరాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆర్ వి ఎస్ ఆర్,మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి,మైనార్టీ నాయకులు అబ్దుల్ రబ్,వారిష్, హస్రత్,జుమాన్,సాదిక్ అలీ, సర్పంచులుతుంగాచంద్రా యాదవ్,సుదర్శన్ రెడ్డి, కళ్యాణ్,వైసీపీ నాయకులు ఎర్రసాని మోహన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,టి.ఎన్.చంద్రారెడ్డి, నిత్య పూజయ్య, పిచ్చయ్య,చంద్ర,పండు,అధికారులు ఈఓపిఆర్డీ సురేష్‌బాబు,ఏపియంగంగాధర్,పంచాయతీ కార్యదర్శిరామసుబ్బారెడ్డి,సచివాలయసిబ్బంది,గృహ సారథులు,వాలంటీర్లువైసీపీకార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు మెరుగైన పాలన

## – సంక్షేమానికి పెద్దపీట వేస్తూ..పేదలకు తోడ్పాటు



సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించిన వివరాల బోర్డు ఆవిష్కరించిన దృశ్యం

వేంపల్లె మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలకు జగనన్న ప్రభుత్వం మెరుగైన పాలన అందిస్తున్నట్లు వైకాపా మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ఆర్.శ్రీనివాసులు,ఎంపిపి ఎన్.లక్ష్మి గాయిత్రీలు పేర్కొన్నారు. శుక్రవారం ముతుకూరు గ్రామంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు, సచివాలయ ఉద్యోగులతో కలిసి నిర్వహించారు. అనంతరం ఆయా పథకాలతో లబ్ధిదారుల వివరాలకు సంబంధించిన బోర్డును వారు ఆవిష్కరించారు. అలాగే ప్రతి గడపకు వెళ్లి ప్రస్తుత ప్రభుత్వ పాలన, గత ప్రభుత్వాల పాలన పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళ్లాలంటే మాట తప్పని, మడమ తిప్పని జగనే కావాలంటూ అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారని చెప్పారు. సంక్షేమానికి పెద్దపీట వేస్తూ..పేదలకు తోడ్పాటునందిస్తున్న ఏకైక ప్రభుత్వంగా వైకాపా చరిత్రలో నిలుస్తోందన్నారు. నాలుగున్నరేళ్ల వైకాపా పాలనలో అర్హతే ప్రామాణికంగా ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు అందినట్లు వివరించారు. గతంలో చంద్రబాబు-పవన్ కళ్యాణ్ కలయికతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, మళ్లీ ఆ అన్యాయానికి తెరలేపినట్లు వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా 175 స్థానాలకు 175 స్థానాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజాభివృద్ధి సిఎం జగన్ తోనే సాధ్యమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి సోమశేఖర్‌రెడ్డి, ఏపి హజ్ కమిటీ డైరెక్టర్ మునీర్, సర్పంచ్ గంగాదేవి, ఎంపిటిసి చంద్రఓబుల్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న పారిశ్రామికవేత్త దాసిరపల్లి జయచంద్రా రెడ్డి



నామకరణ కార్యక్రమంలో జయచంద్ర రెడ్డి

**ములకలచెరువు,మేజర్‌న్యూస్** : ములకలచెరువుమండలం మద్దినా యునిపల్లి పంచాయతీ చంద్రరాజులపల్లి కి చెందిన రాజకీయ నాయకుడు అన్నాల దేవి మంగరాజు మనవడు నామకరణ కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్త రిట్కో డిస్టలరీస్ అధినేత యువనేత దాసిరిపల్లి జయచంద్రారెడ్డి హాజరై వారి బంధువులను గ్రామస్తులను ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తంబళ్లపల్లి మండలం కోసువారి పల్లి పంచాయతీ కొప్పులవారిపల్లికి చెందిన సీనియర్ నాయకుడు ఉప్పుతోల్ల శివరాం తనయుడు నారాయణస్వామి కోడలు శ్వేత వారి నూతన గృహప్రవేశ కార్యక్రమానికితనఅనుచరులతో హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయనతో పాటు తరుగు శివారెడ్డి దాదం వారి పల్లి సర్పంచ్ డిఆర్ వెంకట రమణారెడ్డి, కురబలకోట ఎక్స్ ఎంపీపీ భూమిరెడ్డి, మార్కిరి . ఆంజనేయ రెడ్డి, దాదం .లోకనాథ్ రెడ్డి మార్కిరి వారిపల్లి జి .రెడ్డప్పరెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, ములకలచెరువు ఎక్స్ వైస్ ఎంపీపీ కే.నరసింహారెడ్డి,బి. శంకర్ రెడ్డి,మామిడి గుంపుల ప్రభాకర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, ఆదిరెడ్డి, మల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రామిరెడ్డి,మగ్గాల భాస్కర్, శంకర తదితరులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగు డిపోను సందర్శించిన ఈ డి వెంకటేశ్వరరావు



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు డిపో ను మొదటిసారిగా సందర్శించిన కడప జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు కి స్వాగతం పలికిన డిపో మేనేజర్ పీవీ ప్రవీణ్ , అసిస్టెంట్ మేనేజర్ పెద్ది రాజు, గ్యారేజీ ఇంచార్జ్ కంబగిరి స్వామి అధికారులు ఉద్యోగస్తులు. ఈ సందర్భంగాఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్‌గిడుగువెంకటేశ్వరరావు నీ కలిసి పుష్పగుచ్చం అందించినగ్యారేజీ కమిటీసభ్యులు. అనంతరంఈడిబస్టాండ్ లోని ప్రయాణికుల ప్రాంగణం, కార్గో లను పరిశీలించి, గ్యారేజ్ నందు చెట్లను నాటి గ్యారేజ్ అంతా తిరిగి పరిశీలించారు. అనంతరం గ్యారేజీ సుభ్రత, పచ్చదనం, ఉద్యోగస్తులకు ఆకర్షణీయంగా ఆలోచించే విధంగా ఉన్నటువంటి పెయింటింగ్స్‌లను చూసి, గ్యారేజీ ఉద్యోగస్తుడు అయినటువంటి పెయింటర్ విజయ్ ను, గ్యారేజీ ఇంచార్జి కంబగిరి స్వామి ని, అసిస్టెంట్ మేనేజర్ పెద్దిరాజు ని ప్రశంసా పత్రాలను ఇచ్చి అభినందించడం జరిగింది.

# పేదల అభ్యున్నతికే సంక్షేమ పథకాలు

## తొండూరు మండల వైకాపా ఇన్చార్జ్ వైయస్ మదన్ రెడ్డి

**తొండూరు మేజర్‌న్యూస్ :** పేద ప్రజల ఆర్థిక అభివృద్ధిని ఆకాంక్షిస్తూ పాదయాత్రలో ఇచ్చినటువంటి మేనిఫెస్టో రూపొందించి వాటి అమలుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని తొండూరు మండల వైకాపా ఇన్చార్జ్ మదన్ రెడ్డి ,వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు శశికాంత్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం తొండూరు మండల పరిధిలో రాష్ట్రానికి జగన్ రెడ్డి ఎందుకు కావాలి అన్న నినాదాలను ప్రభుత్వం అందించినటువంటి సంక్షేమ పథకాల కలపత్రాలను ఇంటింటికి పంచుతూ వివరించే కార్యక్రమాలను చేపట్టారు. వాటిలోభాగంగాసచివాలయపరిధిలో ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలువాటికి గాను సచివాలయ పరిధిలో ఖర్చుపెట్టినటువంటి వివరాలను తెలుపుతున్నటువంటి బోర్డు సూచికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండల వైకాపా నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# సేఫ్ ఆన్ రోడ్ "కార్యక్రమం



### ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి – ట్రాపిక్ సీఐ బి.వెంకటప్రసాద్

**పులివెందుల మేజర్‌న్యూస్ :** నిండు నూరేళ్ళ జీవితాన్ని అర్ధాంతరంగా ముగింపు పలికే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ట్రాపిక్ సీఐ బి.వెంకటప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవరం స్ధానిక ఆర్ టి ఓ ఆఫీస్ సమీపంలో గల శ్రీ చైతన్య స్కూల్ స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం"సేఫ్‌ఆన్‌రోడ్ "కార్యక్రమం నిర్వహించారు.పాఠశాలనుంచివిద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ముఖ్యఅతిథిగా సీఐ మాట్లాడుతూ 18ఏళ్ళ నిండిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలన్నారు. లైసెన్సు తీసుకొన్న తరువాతనే వాహనాలు నడపాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏజియం రమణయ్య మాట్లాడుతూ ద్విచక్రవాహన చోదకులు హెల్మెట్, అంతకుపైబడి వాహనచోదకులుసీటుబెల్ట్‌తప్పనిసరిగా ధరించాలన్నారు.నూతనచట్టం మేరకు ఎలక్ట్రిక్ వాహనాలకు 16ఏళ్ళు పడిన వ్యక్తులు లైసెన్సు పొందేందుకు అర్హులుఅన్నారు.ప్రిన్సిపాల్ వందన మాట్లాడారు. కార్యక్రమంలోడీన్‌శివకుమార్,ఇన్చార్జిస్, ఉపాధ్యాయులు,6నుంచి9తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# డా. పెద్దిరెడ్డి నీలవేణి కి రాష్ట్ర స్థాయి ప్రతిభా పురస్కారం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** కడప ఎడ్యుకేషన్ కళా మిత్ర మండలి ఒంగోలు వారు 2023 నవంబర్ 26 వ తేదీన లెక్చరర్‌గా కవయిత్రిగా సామాజిక కార్య కర్తగా నిరంతరంకృషి చేస్తున్న డా. పెద్దిరెడ్డి నీలవేణికి రాష్ట్ర స్థాయి పురస్కారం అందజే యడం అభినందనీయం అని వై. యస్. ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలిపారు తమ రచయితలసంఘంలో కార్యవర్గ సభ్యురాలుగాఉన్ననీలవేణి పురస్కారం అందుకోవడం ఆమె కృషికి నిదర్శనమన్నారు గత సెప్టెంబర్ 5వ తేదీన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ రాలిగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవార్డును కూడా స్వీకరిం చారని తెలిపారు గతంలో కూడా నీలవేణి స్టీరామారావు, శంకర్ ద యాళ్ శర్మ చేతులమీదుగా ప్రతిభా పురస్కారాలు అందుకున్నా రని చెప్పారు ఈ సందర్భంగా వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం గౌర వాధ్యక్షులు షేక్ హుస్సేన్ సత్యాగ్ని, ఉపాధ్యక్షులు గానుగ పెంట హను మంతరావు,డా చింతకుంట శివారెడ్డి, కార్యదర్శులు డాక్టర్‌భూతపురి గోపాల కృష్ణ జింకా సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్య దర్శులు స్వరూప రాణి, షేక్ షబ్బీర్, రెడ్డి శేఖర్ రెడ్డి, సభ్యులు డా జివీజి సాయిప్రసాద్, పాలెం వేణు గోపాల్, చంద్ర శేఖర్ రెడ్డి, డా వెల్లాల వెంకటేశ్వరా చారి, ఎస్ రాజగోపాల్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

# వైకాపా ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### రాష్ట్రానికి జగనన్న ఎంతో అవసరం – మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వైకాపా ప్రభుత్వం లోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అవుతుందని అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం చేస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఏపీ రాష్ట్రానికి ఎంతో అవసరమని రాబోవు ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలకు మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పులివెందుల మునిసిపాలిటీ పరిధిలో ఉన్న గుంత బజార్ సచివాలయం నందు " ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది.కార్యక్రమం మొదటగా ఛైర్మెన్ డా.వరప్రసాద్,రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి , వైస్ చైర్మన్ హాఫీజ్ ,జేసి యస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్ , చంద్రమౌళి, వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్ రెడ్డి, కౌన్సిలర్ రవి పుష్పలత , ఆధ్వర్యం లో సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు అందిన సంక్షేమ పథకాల జాబితా వాటి మొత్తం 29 కోట్ల రూపాయల కు సంబంధించిన బోర్డింగ్ ను , పార్టీ జెండాను మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఎగుర వేయడం జరిగి ంది, కార్యక్రమం లో వార్డ్ కౌన్సిలర్ లు ఖాదర్ భాష,డానియల్ బాబు,రాజ శేఖర్ రెడ్డి, కిరణ్, దాసరి చంద్రమౌళి,పార్టీ నాయకులు రసూల్,ఏర్వా వెంకట్ సుబ్బయ్య, హేమ లత,రవి నాయుడు,మహబూబ్ పీరా, వెంకటాపురం హరి, మహబూబ్ భాష,జయ చాగలేటి,ఖలంధర్,ఆసిఫ్, ఫకృద్దిన్,గంగిరెడ్డి, నాయుడు, గంగరాజు, భాష, వల్లి, సచివాలయం కన్వినర్‌లు రాజా, జహీర్, గృహ సారథులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధికి ఆమడ దూరంలో తెల్లపాడు దళిత కాలనీ



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామ పంచాయతీలోని దళిత వాడలో కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోక పోవడం బాధాకం మని, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలంలోనే అత్యధిక జనాభా కలిగిన అతి పెద్ద దళిత వాడగా పేరుగాంచిన తెల్లపాడు దూలంవారి పల్లె దళితవాడ అభివృద్ధికి దూరంలో కనీస మౌలిక వస్తువులకు కూడా నోచుకోకుండా స్థానిక ప్రజలు పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రతినిత్యం దోమలకే వారి రక్తం దార పోస్తూ వ్యాధి బాధలతో అష్ట కష్టాలు పడుతున్నా మంటూ వాపోతున్న దళితవాడ ప్రజలు విద్యార్థులు చంటి పిల్లలు కనీసం ఇంటిలో నుండి బయట కాలు పెట్టడానికి కూడా భయ పడుతున్నటువంటి పరిస్థితులను అధికారులు చూసినప్పటికీ పట్టిపట్ట నట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు స్థానిక మహిళలు ప్రజలు వాపోతున్నారు వీధులలో తిరగడానికి స్కూటర్లు సైకిళ్ళు పాదచారులు జాగ్రత్త వహించకపోతే నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి గ్రామీణ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని చెప్పున్నారు కానీ వాస్తవంగా గ్రామీణ ప్రాంతాలలోప్రజలసమస్యలపై సంబంధిత అధికారులు దళిత కాలనీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్న రని ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మా గ్రామాన్ని సందర్శించి వెంటనే వీధి రోడ్లపై ఉన్న చెత్త కుప్పలు నీటిమడుగులు, వీధుల్లో పెరిగిన గడ్డి పరక,బురద మట్టినీ తొలగించి స్థానిక ప్రజ లను,ఆదుకోవాలని కోరుతున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని మమ్ములను వ్యాధుల నుంచి దోమలబారి నుండి రక్షించాలని స్థానిక ప్రజలు మొరపెట్టు కుంటున్నారు. అధికారులు వెంటనే దళితవాడను సందర్శించి దళితులను ఆదుకోవాలని కోరుతున్నారు.



# జగనన్నతోనే సుస్థిరాభివృద్ధి సాధ్యం



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** రాష్ట్ర సుస్థిరాభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని మున్సిపల్ ఛైర్మన్ ఎం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు శుక్రవారం మున్సిపల్ పరిధిలోని శ్రీరాముల పేట కాలనీలో ఆరు ఏడు వార్డులలో జగన్ అన్న భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఛైర్మన్ ఎం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం పరితపించే ఏకైక ముఖ్యమంత్రి జగనన్నే అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సామాజిక పించను వృద్ధాప్య వితంతువులకు బాసటగా నిలిచారన్నారు. బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని రాష్ట్ర ప్రజలు జగనన్న ను మరలా ముఖ్యమంత్రి చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆలీ,ఏరికల రెడ్డి, నాగిరెడ్డి కోఆప్షన్ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి, ఆర్వో గంగిరెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ మధు కుమార్, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** పట్టణం లో శుక్రవారం మధ్యాహ్నం వైఎస్ఆర్సిపి కార్యాలయంనందు మన నియోజకవర్గం నుండి అండర్ 17 ద్వారా కబడ్డీ పోటీల్లో ప్రధమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు, మన నియోజకవర్గంలో నుండి రాష్ట్రస్థాయికి 5 మంది విద్యార్థులు అండర్ 14కి ఎంపిక అవడంతో వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ,బహుమతులు ప్రధానం చేసారు.అనంతరం అండర్ 14 ద్వారా జాతీయ స్థాయికి కబడ్డీ పోటీలకు హెచ్‌ఎంఎంఎ స్కూల్ సంబందించిన ఎనిమిదోవ తరగతి విద్యార్థి మద్దిలేటి స్వామికి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట శివ సాయి,స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ మలిశెట్టి రమణ,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, అనంతరాజుపేట ఎంపీటీసీ బండారు మల్లికార్జున మళ్ళీ,కనకరాజు,పిఈటి శంకర్ రాజు,డివి రమణ,పాల్గొన్నారు.

# రూ.1,17 కోట్లతో నాడు నేడు అంగన్వాడీ పనులు

### నోడల్ ఆఫీసర్ నాగరాజు, సిడిపిఓ సౌభాగ్యమ్మ




**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబుల వారిపల్లె పుల్లంపేట కోడూరు అంగన్వాడి కేంద్రాలలో దాదాపు 96 అంగన్వాడి కేంద్రాలలో నాడు నేడు పనుల ద్వారా అత్యాధినిక హంగులతో పనులను చేపట్టినట్లు అధికారి నాగరాజు రైల్వే కోడూరు సిడిపిఓ సౌభాగ్యమ్మలు తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో సర్వసభ్య సమావేశ మందిరమునందు నాడు నేడు అంగన్వాడి సిబ్బందితో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమం ద్వారా అన్నమయ్య జిల్లాలో1.17 కోట్లతో అత్యాధునిక హంగులతో నిర్మాణాలైనా నీటి సౌకర్యము ఎలక్ట్రికల్ వర్క్ పెయింట్స్ తదితర పనులను చేపట్టనున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు నాడు నేడు ద్వారా ఈ పనులను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్పి రాజు, ఏసిడిపిఓసరళదేవిసూపర్వైజర్లుఅనసూయ,ప్రవళిక,యశోద,గుణవతి, నిర్మలాదేవి, నిర్మల,మణిమ్మజయలక్ష్ముమ్మ,జైనందిని,ఎ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే జగనన్న ధ్యేయం



అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరిస్తున్న ప్రజాప్రతినిధులు

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని కాలువపల్లి గ్రామంలో శుక్రవారం స్థానిక సర్పంచ్ మహబూబ్ బాషా,వైస్ ఎంపీపీ మల్లికార్జున ,మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో అశ్విని, ఈవోఆర్డి ఆధ్వర్యంలో ఆంధ్రకు జగనే ముఖ్య మంత్రి ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా సచివాల యం పరిధిలో జరిగిన అభివృద్ధి పనుల వివరాల బోర్డును ప్రారంభిం చారు. అనంతరంవారు మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రభుత్వ అభివృద్ధి పథకాలతో పాటు ఎమ్మెల్యే పెద్దిరెడ్డిద్వారకనాథ్ రెడ్డి సారథ్యం లో ఎంతో అభివృద్ధి జరిగిందని ప్రశంసించారు. పంచాయతీలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను గ్రామ సభలో చదివి వినిపించారు. ఇంకా పరి ష్కారం కానీ సమ స్యలు ఉంటే యుద్ధ ప్రాతి పదికన పరి ష్కారానికి కృషిచేస్తామ నిహామీ ఇచ్చారు. సంక్షేమఫలాల వివరాలు ప్రతి గడపకు చేర్చాలనిఅధికారులనుకోరారు. ప్రజా ప్రతి నిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పెటియం, పెద్దమండ్యం
**కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.**

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

**సెల్ :**
**80740 10854**
**98854 04140**
**76720 42522**


# ఏపీలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

14వ వార్డులో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ - అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె మున్సిపాలిటీ 14వ వార్డు సచివాలయం నందు వైయస్సార్సీపి అమలు చేసిన సంక్షేమ పథకాల బోర్డును మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్ షేక్ షబానా అధ్యక్షతన మునిసి పల్ వైస్ చైర్మన్ జింకా చలపతి,అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లాల చేతుల మీదుగా ఘనంగా ఆవిష్క రించారు.అదేవిధంగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా మాట్లాడుతూ మదనపల్లె మున్సిపాలిటీ 14వ వార్డు నందు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే నవాజ్ బాషాల సహాయ,సహకారాలతో వార్డు కౌన్సిలర్ షేక్ షబానా చొరవ తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగిందని వివరిం చారు.ఇందులో సుమారు 10 కోట్ల 79 లక్షల 78 వేల రూపాయలు నిధులను నేరుగా లబ్ధిదారులకు అందించే కార్యక్రమాలు జరిగాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంట అమలవుతున్నాయని ఇందుకు ఇదే నిదర్శనమని వెల్లడించారు.జింకా చలపతి మాట్లాడుతూ వైఎస్ ఆర్సిపి పాలనలో సంక్షేమ పథకాల అమలుకు అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నా మని తెలిపారు.సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి చేరుతున్నాయని గుర్తు చేశారు.అనంతరంకౌన్సిలర్‌షేక్ షబానా మాటా డుతూవార్డుప్రజల అభివృద్ధి,సమస్యలు పరిష్కారమే తమ నిరంతర ప్రయత్నమ న్నారు.అర్హత కలిగిన లబ్ధిదారులందరికీలబ్ధి చేకూర్చడమే తమ అంతిమ లక్ష్యమని చెప్పారు. కావున రానున్న ఎన్నికల్లో తిరిగి ప్రజలు జగన్మో హన్ రెడ్డికి అండగా నిలిచి తిరిగిఅధికారాన్నికట్టబెట్టాలని కోరారు.జెసిఎస్ మండలఇన్చార్జి బాబాజాన్, సచి వాలయం అడ్మిన్ హరిప్రసాద్‌రెడ్డి,సిబ్బంది, ఆర్పీలు, వార్డు కన్వీనర్లు, గృహ సారదులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అనుకున్న దానికన్నా ప్రజలకు లబ్ధి

- వచ్చే ఎన్నికల్లో వైసీపీ జెండాను మళ్లీ ఎగురవేయాలి
- కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి..



మాట్లాడుతున్న పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

**వల్లూరు మేజర్‌న్యూస్ :** ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అనుకున్న దానికన్నా ఎక్కువగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందించారని కమలా పురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు, మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసేందుకు ప్రజల సహకారం అందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు, శుక్రవారం మండల కేంద్రమైన వల్లూరు గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు, ముందుగా వైసిపి పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం వల్లూరు గ్రామ అభివృద్ధి డిజిటల్ బోర్డును ఆవి ష్కరించారు, ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లా డుతూ రాష్ట్ర ప్రజలకు జగన్ మోహన్ రెడ్డి అందించిన సహాయం మరువ లేనిది అని ఇలాంటి ముఖ్యమంత్రిని మరో మారు ప్రజలు ఎన్నుకోవాలన్నారు, ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటే పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయం కన్వీనర్లు గృహసారుదులు కష్టపడి పార్టీ కోసం పని చేయాలన్నారు, వైసిపి ప్రభుత్వం ద్వారా అందించిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు, తహశీల్దార్ శంకర్రావు, ఎంపీడీవో జయశ్రీ, మండల వైసిపి కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర వైసిపి జనరల్ సెక్రెటరీ ఇంద్ర రెడ్డి శంకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివకుమార్ రెడ్డి, నారాయణరెడ్డి, బాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, ఈవోపిఆర్‌డిప్రసాద్, ఎంఈఓ లీలమ్మ, మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి,సబ్‌ఇన్స్పెక్టర్‌పెద్దఓబన్న,సచివాలయసిబ్బందిప్రజలు పాల్గొన్నారు..



కార్యక్రమంలో ప్రజలు..


సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# రైతులకు ఉపయోగపడే పనులు గుర్తించాలి

- జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ యదుభూషణ్ రెడ్డి..



**వల్లూరు మేజర్‌న్యూస్ :** జాతీయ ఉపాధి హామీ పథ కంద్వారానిర్వహించిన పనుల్లో రైతులకు ఉపయో గపడే పనులను గుర్తించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పి .యదు భూషణ్ రెడ్డి అన్నారు, శుక్రవారం మండల కేంద్రమైన వల్లూరులోని మండల కాంప్లెక్స్ ఆవరణంలో 17వ విడత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం సామాజిక తనిఖీ బహిరంగ సభను నిర్వహించారు, ఈ గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రాజెక్ట్ డైరెక్టర్ యదూ భూషన్ రెడ్డి మాట్లా డుతూ గ్రామాల్లోని ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా 100 శాతం పని దినా లను కల్పించా లన్నారు, అందులో ఎక్కువగా ఎస్సీ ఎస్టీ కుటుం బాలకు పని దినాలు అందేలా చూడాల న్నారు, ఈ ఉపాధి హామీ పథకం ద్వారా కింద 2022-23 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు వివరాలను తెలపడం జరిగింది, ప్రాజెక్ట్ డైరెక్టర్ అన్ని గ్రామాల నివేదికలను పరిశీలించి అక్కడక్కడ జరిగిన పొర పాట్లకు సంబందించి రూ 11,616 వేల రూపా యలను రికవరి చేయాలని ఆదేశించారు, అలాగే వల్లూరులో నేమ్ బోర్డుల సంబంధించి రూ 10,500 రూపాయలు రికవరీ చేయాలన్నారు, ఈ కార్యక్ర మంలోజిల్లానీటియాజమాన్య సమస్త అడిష నల్ పీడీ నాగరత్నమ్మ, ఎంపీడీవో జయశ్రీ, డివివో వెంకట నారాయణ,యోగాంజనేయ రెడ్డి, కమలా పురం ఏపీడిసోమశేఖర్‌రెడ్డి,అంబుడ్స్ మెన్ సాంబ శివరెడ్డి, క్వాలిటీ కంట్రోల్ అధికారి విజయభాస్కర్, సోషల్ ఆడిట్‌ఎస్‌ఆర్పి మూర్తి, ఏపీవో సుధారాణి, పంచా యతీరాజ్‌పవన్,ఈసీపార్ధసారథి, అన్న నాయక్, డిఆర్పిలు, టిఏ లు, ఎఫ్‌ఎలు పాల్గొన్నారు..



# సుప్రీంకోర్టులో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించడం హర్సినీయం

### బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు



అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** సుప్రీమ్ కోర్టులో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతష్ఠించడం హర్షించదగ్గ విషయంనవంబర్ 26 వ తేదీన రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొనిస్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు గడిచిన తర్వాతభారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం భారతీయులంతా హర్షించదగ్గ విషయమని బిజెపి యస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు కొనియాడారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు యస్సీ కాలనీ లో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి నాయకులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ విగ్రహం భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఏర్పాటు చేయడం సామాజిక న్యాయ యోధుడైన ఆయన దేశానికి రాజ్యాంగాన్ని అందించిన దిక్సూచి ఆయన అని తన చూపుడు వేలుతో సామాజిక న్యాయం, ప్రగతి వైపు పయనించమని ప్రజలకు స్ఫూర్తినిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కారపాకుల రాజశేఖర్,భాస్కర సుధాకర్,రాజు,సునీల్,చంటి, అరవింద్, వినయ,సూర్య తదితరులు పాల్గొన్నారు

# టక్కోలులో గడ్డివామి దగ్ధం: 15 వేలు నష్టం

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సిద్దవటం మం డలంలోని టక్కోలు గ్రామ శివాలయం వెనక ఉన్న గడ్డి వాముకు శుక్రవారం ప్రమాదశాత్తు నిప్పంటుకొని దగ్ధమైంది. టక్కోలు గ్రామానికి చెందిన బత్తల సుబ్బరాయుడు అనే రైతు ఇటీవలె వరి కోసి ధాన్యాన్ని ఇంటికి చేర్చి గడ్డిని పశువుల కోసం వాము వేశారు. గడ్డివాము దగ్ధం కావడంతో స్థానికులు సమాచారాన్ని కడప అగ్నిమాపక సిబ్బందికి తెలపడంతో సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే రైతుకు రూ.15 వేల మేర నష్టం వాటిలిందని తెలిపారు.



# విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్లలోని సిఐటియు ఆఫీసు నందు ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ,ఏపీ ఆటో డ్రైవర్ల యూనియన్ ,ఏపీ భవన నిర్మాణ యూనియన్ పాల్గొన్నారు (సిఐటియు అనుబంధం) మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 27 28న విజయవాడలో మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాదు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, పేదలు,కార్మికులు, సామాన్య ప్రజల సమస్త ప్రయోజనాలను నరేంద్ర మోడి ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు వారు తెలిపారు. బ్యాంకులలోని లక్షల కోట్ల రూపాయలను కార్పొరేట్లకు ఉదారంగా అందజేస్తూ, ఈ 9 సంవత్సరాల కాలంలో దాదాపు రూ.12 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ పేరుతో రుణ మాఫీ చేసిందని చెప్పారు. వ్యవసాయ సంక్షోభం ఫలితంగా అప్పుల ఊబిలో కూరుకు పోయి ఆత్మహత్యలు చేసుకుం టున్న రైతుల రుణాలు మాఫీ చేయ డానికి మోడీ ప్రభుత్వానికి చేతులు రావ డం లేద న్నారు. కార్పొరేట్ కంపెనీల రుణాలు మాఫీ చేయడం కాదు.. రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.సామాన్య ప్రజలపైన పన్నుల భారాన్ని పెంచుతూ, కార్పొరేట్లకు ఐ.టి, ఎక్సైజ్, కస్టమ్స్,కార్పొరేట్ టాక్స్ ల పైన లక్షలాది కోట్లరూపాయల రాయితీలను ఇస్తున్నదని అన్నారు.. కార్పొరేట్లకు లాభాలు పెంచి ప్రజల సం పదలు లూటీ చేస్తున్న కార్పొరేట్లను తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈనెల 27 ,28 తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి మహాధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కరపత్రాలు ఆవిష్కరణలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు ఓబులాపురం విజయమ్మ అంగన్వాడీ యూనియన్ టేగురుపేట సెక్టార్ లీడర్ దస్తగిరమ్మ పోరుమామిళ్ల సెక్టా లీడర్ జ్యోతిమ్మ వాణి రవణమ్మ అంగన్వాడీ టీచర్లు ఆటో యూనియన్ అధ్యక్షులు బొజ్జ చిన్నయ్య గురయ్యభవన నిర్మాణం మండల నాయకులు నజీరు హరిబాబు ఆటో డ్రైవర్లు భవన నిర్మాణం నాయకులు సిఐటి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తొలి విప్లవకారుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

### ఘనంగాఉయ్యాలవాడ నరసింహారెడ్డి 218వ జయంతి వేడుకలు - ఏపీ రాష్ట్ర రెడ్డి సంఘంజిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర సమరయోధులు తెలుగు తొలి విప్లవకారుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటిష్ వారిని ఎదిరించి, వారికి ముచ్చెమటలు పట్టించిన మహా గొప్ప వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని ,ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వైయస్సార్ కడప జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రొద్దుటూరు పట్టణంలోని వివేకానంద క్లాత్ మార్కెట్ ఎదురుగా ఉన్నస్వాతంత్రసమరయోధులు,ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహమునకు పూలమాలవేసి ఘన ంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంఘం వైయస్సార్ కడప జిల్లా అధ్య క్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటీష్ వారిని ఎదిరించి వారికి మూడు చెరువుల నీళ్లు తాగించిన, స్వాతంత్ర సమరయోధులు, తెలుగు తొలి విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని అన్నారు.తొలిస్వాతంత్రఉద్యమానికి 100 సంవత్సరాల ముందే దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి, వారికి ముచ్చెమటలు పట్టించిన వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని అన్నారు. ఈయన 1806 సంవత్సరం నవంబర్ 24వ తేదీనకర్నూలు జిల్లా కోయిలకుంట్లలో పెద్ద మల్లారెడ్డి దంపతులకు జన్మించారు.1847 ఫిబ్రవరి 22వ తేదీన జిల్లేటి వద్ద బహిరంగంగా నరసిం హారెడ్డిని ఉరి తీసింది బ్రిటీష్ ప్రభుత్వంఅనివారుఆవేదన వ్యక్తంచేశారు. స్వాతంత్రం కోసం పోరాడే విప్లవకారులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా 1877 వరకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తలని కోయిలకుంట్ల కోటలో ఊరి కొయ్యకు వేలాడదీశారని వారు గుర్తుచేశారు. అలాంటి గొప్ప విప్లవకారుని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఉయ్యాలవాడ నరసిం హారెడ్డి పేరు మీద పోస్టల్ స్టాంప్ ను విడుదల చేసిం దన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతి ని నిర్వహి ంచడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రొద్దు టూరు మండల ఉప మండల అధ్య క్షులు అసం దస్తగిరిరెడ్డి,రెడ్డి సంఘం సభ్యులుబొమ్ములక్ష్మీ పుల్లారెడ్డి, అమ్మిరెడ్డిచిన్న అంకిరెడ్డి, నారు పల్లె లక్ష్మీ నారాయణ రెడ్డి, నారుపల్లె శివ దస్తగిరి రెడ్డి, కె.పరమేశ్వరరెడ్డి, పాల్గొన్నారు.



నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# ఘనంగా అయ్యప్ప అంబుల పూజ మహోత్సవం

### 32 వేల రూపాయలకు లడ్డును దక్కించుకున్న అమర్నాథ్ రెడ్డి



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలోని గ్రామంలో నల్లగొండ వారి పల్లె గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వామి అంబుల పూజ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగా, అయ్యప్ప స్వామి లడ్డు ప్రసాదాన్ని 32 వేల రూపాయలకు వేలంపాటలో తేరా నాంపల్లి కు చెందిన అమర్నాథ్ రెడ్డి కైవసం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా నల్లగొండ వారి పల్లె గ్రామంలోని సాయినాథ ఆలయంలో గురు స్వామి వెంకట్రామిరెడ్డి అంబకపల్లె శీను స్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా అలంకరించి నటువంటి స్వామివారి మండపంలో శాస్త్రవేత్తంగా అయ్యప్ప కి పంచామృత అభిషేకం సహస్రనా మార్చనం తదితర పూజ కార్యక్రమాలను తాంత్రిక రాధన పద్ధతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించినటువంటి భజన కార్యక్రమాలు కేరళ వాయిద్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి అనంతరం సాయంకాల సమయాన అయ్యప్ప గ్రామోత్సవం నిర్వహించగా భక్తులు భక్తులు అయ్యప్ప స్వాములు కాయ కర్పూరాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకోగా ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు వాటిలో భాగంగానే అయ్యప్పకు నైవేద్యంగా సమర్పించి నటువంటి లడ్డును వేలంపాట నిర్వహించగా 5000 రూపాయలతో మొదలు అయ్యి రెండు వేల రూపాయలకు అమర్నాథ్ రెడ్డి సొంతం చేసుకున్నారు ఈ సందర్భంగా అమరనాథరెడ్డికి గురుస్వాములు అయ్యప్పలు ఆశీర్వచనాలు అందించారు



# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం..

### నాటు సారా, జూదాలు ఆడే 17 మంది అరెస్ట్.. - ప్రజలు సమాచారం ఇస్తే విస్తృత దాడులు నిర్వహిస్తాం ఎస్సై రామకృష్ణ...

**నిమ్మనపల్లి మేజర్ న్యూస్ :** నిమ్మనపల్లె మండలంలోని వివిధ ప్రాంతాల్లో నాటు సారా పేకాట పై నిమ్మనపల్లి ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో విస్తృతంగా దాడులు నిర్వహించి అక్రమంగా నాటు సారా అమ్ముతున్న 6 మంది పేకాట ఆడుతున్న 21 మందిపై అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి వారిని రిమాండ్ పంపించినట్లు ఎస్సై తెలిపారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నిమ్మనపల్లి మండల పరిధిలోని గత 20 రోజులుగా అక్రమ సారా పేకాట గంజాయి దొంగతనాల పై సిబ్బంది ఎప్పటికప్పుడు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని గ్రామాల్లో నాడు సారా పేకాట దొంగతనం గంజాయి తదితర అంశాలపై ప్రజల పోలీసులకు సహకరించాలని వారు తెలిపారు నాటు సారా పేకాట దొంగతనాలు గంజాయి వికరాలపై ఇలాగే పురాతమైతే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వారిపై కేసు నమోదు చేయాల్సి వస్తోంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ హెడ్ కానిస్టేబుల్ శివరామకృష్ణ చక్రవర్తి పోలీసులు ఎం రాజేష్ బి రామచంద్ర శివకుమార్ రెడ్డి భాషా తదితరులు పాల్గొన్నారు





# విద్యుత్ బకాయిలపై ఏడికి చర్యలేవి

ఏడీకి వినతిపత్రం ఇస్తున్న బ్రహ్మానందరెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని కోటవీధి పరిధిలో ఉన్న 15 16 సచివాలయ పరిధిలో ఉన్న వాటర్ ప్లాంట్ విద్యుత్ బకాయిలను విద్యుత్ శాఖ అధికారులు వసూలు చేయకుండా వదిలేశారు అయితే విద్యుత్ బకాయిలు 11.22.539 రూపాలు బకాయి ఉన్నారు కానీ విద్యుత్ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు అయితే విద్యుత్ శాఖ అధికారులు ఉన్నట్లుండి వచ్చి కరెంటు నిలిపివేస్తే ఆ ప్రాంత ప్రజలు త్రాగునీటి కోసం చాలా అవసరం పడాల్సి వస్తుందని జమ్మలమడుగు పట్టణ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు పాముల బ్రహ్మానంద రెడ్డి శుక్రవారం విద్యుత్ శాఖ ఏడికి ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు అనంతరం పాముల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఈ ప్లాంట్ ను గతంలో కొంతమంది దాతలు సహాయంతో ఈ వాటర్ ప్లాంట్ ను నిర్మించడం జరిగిందిఅనిఅన్నారుతర్వాతమున్సిపాలిటీకి అప్పగించారు 2019 సంవత్సరం తర్వాత మున్సిపల్ అధికారులు ఆ ప్లాంట్ ను కొంతమంది ప్రవేట్ వ్యక్తులకు అప్పచెప్పినట్లు ఆయన తెలిపారు 2019 సంవత్సరం ముందు ఎలాంటి విద్యుత్ బకాయిలు లేవు 2019 సంవత్సరం తర్వాత ఇంతవరకు విద్యుత్ బకాయిలు చెల్లించకుండా ఇప్పుడు ఆ ప్లాంట్ నందు ప్రైవేట్ వ్యక్తులు బిందె త్రాగునీరు ఐదు రూపాయలకు అమ్ముకుంటూ విద్యుత్ను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు ఆ ప్రైవేట్ వ్యక్తులు విద్యుత్ బకాయిలు చెల్లించకుండా లక్షల రూపాయల్లో పెంచారు అదే బీదవారు అయితే వందలు 200.300 బ్యాలెన్స్ ఉంటే ఆ ఇంటికి విద్యుత్తు నిలిపివేసి బకాయిలను వసూలు చేస్తారు ఈ విషయం విధి శాఖా పై అధికారులకు తెలిపినప్పటికీ ఇంతవరకు చర్యలు తీసుకోవడంతో ఈరోజు ఏడిని కలిసివినతిపత్రం సమర్పించడం జరిగిందని ఆయన తెలిపారుఇలాగేకొనసాగితేజమ్మలమడుగు పట్టణం లోనిఅన్నిప్రజాసంఘాలు రాజకీయ నాయకులతో కలిసి ఉద్యమాలు చేస్తామని ఆయన తెలిపారు

# యోగానంద ఫౌండేషన్ వారి అధ్వర్యంలో నూతన బోర్ వేపించిన తిప్పిరెడ్డిపల్లిసర్పంచ్ బండి నాగేంద్ర



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం తిప్పిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీ ప్రకాష్ నగర్ కు వాటర్ తగ్గడం వలన వైస్సార్ కడప యోగానంద ఫౌండేషన్ ద్యారా నూతన బోర్ ను స్టార్ట్ చెయ్యడం జరిగింది బోర్ వెల్ ను టెంకాయ కొట్టి ప్రారంభించిన సర్పంచ్ బండి నాగేంద్ర, శ్యామ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు నూతన బోరు సక్సస్ కావడం తో గ్రామ ప్రజలు సర్పంచ్ గారు ఫౌండేషన్ ప్రెసిడెంట్ స్వామి నాధంకి శ్యామ్‌కి ధన్య వాదములు తెలియచేసారు.

# కన్స్యూమర్ రైట్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**బద్వేల్ మేజర్ న్యూస్ :** వినియోగదారుల హక్కు పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వినియోగదారుల ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుడారి తిరుపాలు అన్నారు.రాచయ్యపేట, గోపవరం మండలం, వైయస్సార్ కడప జిల్లా, జిల్లా పరిషత్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, నియోజకవర్గ స్థాయి అవగాహన రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యం లో వస్తువుల నాణ్యత, పరిమాణాలు లోపించిన తినుబండారాలను పసిబిడ్డలు తిని అనారోగ్యాల పాలవుతున్నారని,అటువంటి విషయాలపై విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులుఅవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ కవర్ల నిర్మూలన, పరిసరాలపరిశుభ్రత,పెద్దలపట్లగౌరవం అలవర్చుకునేలా ఉపాధ్యా యులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రధా నోపాధ్యాయులు పి శ్రీనివాసులు,ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, శేషారెడ్డి,వినియోగదారులఫోరంరాష్ట్రయూత్ ప్రెసిడెంట్‌కళ్యాణ్,మండల ఫోరం సభ్యులు పాల్గొన్నారు



# నేడు విద్యుత్ సరఫరాకీ అంతరాయం

**రాజంపేట ప్రతినిది మేజర్‌న్యూస్ :** నేడు 33 కెవి తాళ్ళపాక ఫీడర్, పెనగలురు,కొండూరు లైన్స్‌కు సమీపంలో ఉన్నటువంటి చెట్లు తొలగించే కార్యక్రమం మరమత్తులు చేయదలచాము. కావున తాళ్ళపాక, టి బోయన పల్లి,గుండ్లురు వీటి పరిదిలో ఉన్న పరిసర గ్రామీణ ప్రాంతాలలో 'విద్యుత్ సరఫరా' ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకులి నిలిపివేయబడును.కనుకవినియోగదారులువిద్యుత్‌సంస్థకు సహకరించాలనిరాజంపేట విద్యుత్ డీఈ యం సురేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.



# 1న వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం...

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం 16వ వార్షికోత్సవ సందర్భంగా గ్రామోత్సవమును డిసెంబర్ 1న వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం అయ్యప్ప స్వామి దేవస్థానంలో గ్రామోత్సవ ఆహ్వాన పత్రిక కరపత్రాలను ఆలయ కమిటీ ప్రతినిధులు విధులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తేదీ శుక్రవారం ఉదయం గణపతి పూజ, స్వస్తివాచనం తో పాటు గణపతి స్వామి, అయ్యప్ప స్వామి, సుబ్రమణ్య స్వామి, సాయిబాబా స్వామి మూలవిరాట్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, హోమాలు, అలంకారాలు నిర్వహించ నున్నట్లు తెలియజేశారు ఉదయం 10 గంటలకు ఉత్సవ మూర్తులకు భక్తాదులు తమ స్వహస్తాలతో పాలా భిషేకం చేసే లాగున అవకాశం కల్పించామన్నారు. భక్తులు పాలు, పెరుగు, చక్కెర ,నెయ్యి ,గంధం వంటి పదార్థాలను తీసుకుని రావాలన్నారు సాయంత్రం 5 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం వద్ద నుంచి గ్రామోత్సవం మొదలవుతుందన్నారు. గ్రామోత్సవం వెంట నెల్లూరు మహిళలచే కోలాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలియజేశారు కేరళ వారిచే వాయిద్యబృందం ఏర్పాటుచేశామన్నారు. అదేవిధంగా ఇస్కాన్ మహిళా భక్తులు కోలాటం నిర్వహించ నున్నట్లు తెలియజేశారు. సాయంత్రం 6 గంటలకు పాత బస్టాండ్ వద్దనున్న వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం నుంచి మహిళలు జ్యోతులు పట్టుకొని గ్రామోత్సవం వెంట పాల్గొనాలని కోరారు. జ్యోతులు పట్టుకుని వచ్చే మహిళలు ఒక ప్లేటు కొద్దిగా బియ్యం తీసు కురావాలన్నారు . గ్రామో త్సవం వెంట కలశాలను తీసుకొని పోయే కన్యస్వాములు దేవ స్థానంలో 151 రూపాయలు చెల్లించి రసీదు పొంది పేర్లు నమోదు చేయించు కోవాలన్నారు. రాత్రి 10 గంటల సమయంలో అంబటి రామస్వామి మున్సిపల్ కాంప్లెక్స్ అమ్మవారి శాల వద్ద బిక్ష ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ప్రతిరోజు దేవస్థానంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భక్తులు 8116 చెల్లించి ఒకరోజు బిక్ష చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. ఈ గ్రామస్తువ కార్యక్రమంలో రాజంపేట,పుల్లంపేట, పెనగలూరు, ఓబులవారిపల్లి మండలాలలో ఉన్న అయ్యప్ప మాలధారలతో పాటు వివిధదేవత మూర్తుల దీక్షలు చేపట్టిన మాలదారులు, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసి అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు పొందాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. కర పత్రాలు విడుదల చేసిన వారిలో ఆలయ కమిటీ ప్రతినిధులు రాఘవరెడ్డివెంకటేశ్వర్ రెడ్డి, కొండా సత్యనారాయణ, కే నాగరాజ, కే దాము ఆచారి, కుప్పా రమేష్, కే సుధా, ఐ సి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో మహిళను కాపాడిన యువకుడు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ పోరుమామిల్లలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు జ్వరం తో చేరగా రక్త కణాలు తగ్గాయని, వైద్య సిబ్బంది ఏ పాజిటివ్ రక్తం ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలుపగా పేషెంట్ తరపున బంధుమిత్రులు రక్తం కోసం రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్‌వ్యవస్థాపకులు నాయబ్ రసూల్ ను సంప్రదించగా అతను వెంటనే స్పందించి పోరుమా మిళ్లకు చెందిన ఖాజా చే ఏ పాజిటివ్ రక్తం అత్యవసరంగా రక్త దానం చేపించారు.ఈ సందర్భంగా సంస్థ పౌండర్ రసూల్ ప్రసాద్ లు అడిగిన వెంటనే , రక్త దానం చేసినదుకు ఖాజ ను అభినందించారు.ఎవరికైనా అత్యవసరంగా రక్తం కావాలనుకుంటే 8125991900,వాట్స్ అప్ నంబర్ కి మెసేజ్ చేయాలని తెలిపారు.

# రైల్వే కోడూరులో కొత్త పూలు పూయిస్తున్న వైసీపీ ప్రభుత్వం

కాంట్రాక్టర్లకు ఉచితంగానే పూజ సామాగ్రి వితరణ చేస్తానన్న, పంతగాని నరసింహ ప్రసాద్

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా ఒకే ప్రజా ప్రతినిధిని ఎన్నో మార్లు గెలిపించిన అభివృద్ధి శూన్యంగానే ఉందని రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ విమర్శించారు.ఈ సందర్భంగా పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల శాసనసభ్యులు 215 కోట్ల తో సోమశిల బ్యాక్ వాటర్ ను తెస్తామని చెప్పడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఇరిగేషన్ పనులు పూర్తిస్థాయిలో పెండింగ్ లో ఉన్నాయని, ప్రభుత్వం కేవలం పేపర్ ప్రకటనలు తప్ప ఆచరణ శూన్యంగా ఉందని ఆయన దుమ్మెత్తి పోశారు. ఇటీవల 10 ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేని నాయకులు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు చెప్పడం సిగ్గుచేటు అని ఆయన చెవిలో పూలు,కాలీఫ్లవర్ పెట్టుకొని పూర్తిస్థాయిలో విమర్శించారు. ముఖ్యంగా రైల్వే కోడూరుకు కాంట్రాక్టర్లు రావాలంటే బెంబేలెత్తి పోతున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా నియోజక వర్గంలో కేవలం పేపర్ ప్రకటనలతోనే సమాధానం చెప్పి ఆచరణ శూన్యంగా ఉందని ఈ విషయాన్ని రైల్వే కోడూరు ప్రజలు పూర్తిస్థాయిలో ఆత్మ విమర్శ చేసుకుని రానున్న ఎన్నికలలో తప్పక ప్రజాప్రతినిధిని ఇంటికి తరిమే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా చిట్వేల్ లోని గొట్టు మానుకోన, కొన్ని చిన్న చిన్న ఇరిగేషన్ పనులు పూర్తిస్థాయిలో చేయలేకుండా ఒక తట్ట మట్టి కూడా వేయలేక పోతున్నారని ,ఇంతకన్నా దౌర్భాగ్యం




వైసీపీకి లేదని ఆయన అన్నారు. కేవలం ఎమ్మెల్యేగా గెలిచి సొంత పనులు చేసుకుని స్వలాభం పొందుతున్నాడని, ఇక అతని ఆటలు సాగవని పంతగాని తీవ్రంగా విమర్శించారు.

# మైదుకూరులో సీసీ కెమెరాలు నిర్వహణ పునరుద్ధరణ చేపట్టిన సీఐ మస్తాన్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణంలో ప్రజారక్షణ ,భద్రతలో కీలకమైన సీసీ కెమెరాలు మరమ్మతుకులోనై ఉండటంతో మైదుకూరు పట్టణ సీఐ మస్తాన్ ,ఎస్ ఐ మద్ది లేటి ల చొరవతో మరమ్మ తులు చేసి పునరుద్ధరిం చారు. సీసీ కెమెరాలు పునరుద్ధరించి కంట్రోల్ రూమ్ కు అను సంధానం చేశారు. శ్రీకృష్ణదేవరాయ కూడలి,బైపాస్ రోడ్డు ,కడప రోడ్డు, బద్వేల్ రోడ్డు లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు అన్నింటిని పునరుద్ధరిం చారు.దీనితో మైదుకూరు పట్టణంలో దొంగతనాలకు నేరాల కు అడ్డుకట్ట వేసినట్లు అవుతుందని స్థానిక ప్రజల హర్షం వ్యక్తం చేశారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకమని షాపుల యజమానులు ,ప్రజలు తమ నివాసాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# శ్రీ పావని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హెల్మెట్లు,చీరలు పంపిణీ

– భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం – వ్యవస్థాపక అధ్యక్షులు బి.ఏ.రాజస్వామి వెల్లడి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** శ్రీపావని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు,ద్విచక్ర వాహన వినియోగదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు.శుక్రవారం స్థానిక అమ్మచెరువు మిట్ట ద్వారక నగర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులతో కలసి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బి.ఏ రాజు స్వామి మాట్లాడుతూ తన కుమార్తె స్వర్గీయ పావని పదవ వర్ధంతి సందర్భంగా ద్విచక్ర వాహన వినియోగదారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని హెల్మెట్లు వినియోగంపై అవగాహన కల్పిస్తూ వారికి ఉచితంగా అందజేశామని చెప్పారు.ఈ కార్యక్రమం గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి ఏటా ఆనవాయితీగా తన కుమార్తె వర్ధంతి రోజున నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అదే క్రమంలో పేద మహిళలకు చీరలను అందజేశా మన్నారు. శ్రీపావని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ముం దుకు సాగుతున్నట్లు స్పష్టం చేశారు.అంతే కాకుండా పేద విద్యార్థులకు శ్రీపావని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రోత్సాహకాలు అందిస్తామని,పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించే ప్రయత్నాన్ని త్వరలో చేపట్టనున్నట్లు వెల్లడించారు.శ్రీపావని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ శ్రీపావని చారిటబుల్ ట్రస్ట్ ఉన్నత ఆశయాలతో సమాజ హితం కోరుతూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగానే ప్రత్యేక వాహన వినియోగదారుల భద్రత కోసం ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేయడం జరుగుతోందని చెప్పారు. మహిళలు, వాహనవినియోగదారులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హిందూ ముస్లిం ల సామరస్యం సాయినాథ్ శర్మ లక్ష్యం

కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ..



**కమలాపురం మేజర్ న్యూస్ :** కమలాపురం మండలంపెద్దచెప్పలిలో ఒకేరోజు అయ్యప్ప వార్షికోత్సవ గ్రామోత్సవం, ఖాదర్ వల్లి ఉరుసు ఉత్సవాలు జరగడం విశేషం. కమలాపురం నియోజకవర్గ ప్రజా నాయకుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అటు ఖాదరవల్లి ఉరుసు ఉత్సవంలోనూ, అయ్యప్ప స్వామి వార్షికోత్సవం లోను కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పాల్గొని మతసామ రస్యాన్ని పెంచే పూజలు నిర్వహించారు. గ్రామంలో అయ్యప్ప స్వామి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురుస్వామి బలరాం ఆధ్వర్యంలో సాయినాథ శర్మను కలిసి ఉత్సవానికి తగిన సహాయం చేయాలని కోరడంతో 30 వేల రూపాయలు అయ్యప్ప ఉత్సవ సేవకు కమిటీ సభ్యులకు అందించారు. అలాగే గ్రామంలో కొత్తగా ఇదే రోజు ఖాదరవల్లి దర్గాలో ఉరుసు ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఉరుసు ఉత్సవానికి సహకార మందించాలని దర్గా కమిటీ సభ్యులు సాయినాథ్ శర్మను కోరడంతో దర్గా ఉరుస ఉత్సవాల కోసం 20 వేల రూపాయలు ఈ సభ్యులకు అందించారు. ఈ మేరకు ఆయా కమిటీ సభ్యులు ఆహ్వానం చేయడంతో సాయినాథ్ శర్మ గ్రామంలోని తన వర్గయులందరితో రెండు ఉత్సవాలలో స్వచ్ఛం దంగా పాల్గొని విజయవంతం చేయాలని సూచించడంతోపాటు తాను కూడా ఖాదరవల్లి దర్గా లో ప్రార్థన చేసి అనంతరం అయ్యప్ప స్వామి ఆలయానికి వెళ్లి భక్తిశ్రద్ధలతో తన అనుచరులు సన్నిహితులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ గ్రామంలో ఒకేరోజు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా ఉరుసు ఉత్సవం అయ్యప్ప గ్రామోత్సవం నిర్వహించడం శుభ పరిణామమన్నారు. గ్రామస్తుల ఒదరూ రెండు ఉత్సవాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం చూస్తుంటే పెద్ద చెప్పాలి గ్రామం మతసామరస్యానికి





ప్రత్యేకంగా నిలుస్తోందన్నారు. ఉత్సవాలకు విచ్చేసిన సాయినాథ్ శర్మకు ఆయా కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు అనంతరం కమిటీ సభ్యులు ఘనంగా సాయినాథ్ శర్మ ను సత్కరించారు. సాయినాథ్ శర్మ వెంట పెద్దచెప్పల్లి కొండాయపల్లె ఎంపీటీసీ మెంబర్ నాగరాజా చారి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ హరితాసుధాకర్ మైనారిటీ నాయకులు మహమ్మద్ రఫీ , గౌస్ఆజాం గ్రామ మాజీ ఎంపీటీసీ నరసింహులు కాపు సంఘం నాయకులు అనకాల రమేష్ సాయినాథ్ శర్మ అభిమాన సంఘ నాయకులు నామాల రాజా రమేష్ ఏసు రత్నం చిరంజీవి సుబ్బారాయుడు శ్రీనివాసులు లక్ష్మయ్య మైనారిటీ నాయకులు మహారాజ్, హస్సన్ మాబాష అబ్దుల్ హైదర్ వల్లి వార్డ్ మెంబర్ కరిమూన్ బిసి నాయకులు రాచవారి పల్లి రమణ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌస్ ఆజం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలను సాయినాథ్ శర్మ ప్రారంభించారు.

# మిట్స్ కళాలలో చర్మ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

– ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రతిమ గుప్తా

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు శుక్రవారం మహిళలకు వచ్చే చర్మ వ్యాధులపై ఆ వ్యాధికి తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ప్రతిమ గుప్తా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందమైన,మచ్చలు లేని,మృదువైన చర్మం కావాలని ప్రతి ఒక్క అమ్మాయి కోరుకుం టుంది, కానీ రుతుక్రమం,హార్మోన్ల అసమతుల్యత, ఒత్తిడి, కాలుష్యం,చెడు ఆహార అలవాట్లు, జన్యుపరమైన కారణాల వల్ల అనేక చర్మ సమస్య లను ఎదుర్కొంటూ ఉంటారు.ఈ చర్మం సమస్యల కారణంగా అందవిహీనంగా మరతారు.దీని వల్ల నలుగురిలోకి వెళ్లడానికీ వెనకాడుతుంటారు. మహిళలు తమ చర్మ సమస్యలకు తక్షణమే పరిష్కారాలను మరియు సంభందిత డాక్టర్లను సంప్రదించి జాగ్రత్తలను తీసుకోవాలి.నేటి కాలంలో చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరిలో చర్మ సమస్యలు పెరిగిపోతున్నాయి.చర్మం శరీరంలోనే అతిపెద్ద అవయవం.శరీరం లోపల ఉండే భాగాలను రక్షించటం శరీర ఉష్ణోగ్రతను నియంత్రి ంచటం చర్మం యొక్క ముఖ్యమ్మైన పని. శరీర పోషణకుఅవసరమయ్యే నీరు,



విటమిన్లు కొవ్వులను సైతం చర్మం నిల్వచేస్తుంది. చర్మంపై కెరాటిన్,ఫైబ్రొస్ ప్రోటీన్,లిపిడ్స్ వంటివి ఉండటం వల్ల హానికరమైన బాక్టీరియా,వైరస్ కారక క్రిములు శరీరంలోకి ప్రవేశించకుండా కాపాడుతుం టుందన్నారు.చర్మం యొక్క రంగు అనేది వారసత్వంగా కూడా రావచ్చు.శరీరంలో చర్మ సమస్య మొదలైతే తొందరగా తగ్గకపోవచ్చు.చాలా మంది సమతుల్య ఆహారం తీసుకోకపోవడం మరియు పోషకాహార లోపం కారణంగా అనేక రకాల చర్మ వ్యాధుల బారిన పడుతుంటారు.అయితే తరచుగా చర్మ వ్యాధులతో బాధపడేవారు కొన్ని సాధారణ పద్ధతులను పాటించడం ద్వారా కొంత ఉపశమనం పొంద వచ్చునన్నారు.తగినంత నీటిని తీసుకోవడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉండడమే కాక చర్మం కూడా మెరుస్తూ ఉంటుందని, క్యారెట్‌లను తీసుకోవడం వల్ల ఇందులో ఉండే విటమిన్–ఎ చర్మం పొడి బారకుండా తేమగా ఉండేలా చేస్తుందన్నారు. విటమిన్–సి ఎక్కువగా ఉండే నారింజ,స్ట్రాబెర్రీలు, యాపిల్స్,పుచ్చకాయ, అరటిపండు,బొప్పాయి వంటి వాటిని తీసుకోవాలని విద్యార్థినిలకు సూచించారు. గ్రీన్ టీ సాల్మన్ చేపల్లో కూడా యాంటీ ఆక్సిడెంట్స్ ఫ్యాటీ యాసిడ్లు అధిక మొత్తంలోఉండడంవల్ల ఇవి కూడా చర్మ సంరక్షణకు తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలఐఐసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ గీతాదేవి, ఇంటర్నేషనల్ సెల్ సీనియర్ మేనేజర్ విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాచమల్లు ప్రారంభించిన షిరిడి సాయి స్వీట్స్ అండ్ బేకరీ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** స్థానిక జమ్మలమడుగు రోడ్డు లోని విజయ కుమార్ హాల్ ఎదురుగా ఉన్న సిరిపురి కాంప్లెక్స్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన షిరిడి సాయి స్వీట్స్ అండ్ బేకరీని శుక్రవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన యాజమాన్యాన్ని అభినందించారు. పరమేశ్వరుని ఆశీస్సులతో ఈ బేకరీ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఆధునిక కార్యదర్శి పోవరెడ్డి నరసింహారెడ్డి, నాలుగో వార్డ్కౌన్సిలర్వరికూటిఓబుల్ రెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీబోర్డుమెంబర్కాకర్లనాగ శేషారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు,డైరెక్టర్లు,వైఎస్ఆర్సిపిముఖ్యనాయకులుఅభిమానులు పాల్గొన్నారు.



## భక్తులు సమర్పించిన వస్తువులకువేలంపాట

29న నెల్లాలలో దేవస్థానం ఆవరణంలో వేలం..

**రాజుపాళెం మేజర్ న్యూస్ :** స్వామి అమ్మవార్లకు భక్తులు సమర్పించిన వస్తువులతోపాటు కొబ్బరి చిప్పలు టెంకాయ అంగడి నిర్వహణకు ఈనెల 29న బుధవారం వేలంపాట నిర్వహిస్తున్నట్లు వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బి.వి నరసయ్య తెలిపారు పెసర బేడలతో కూడిన బియ్యం, పంచలు, పెద్ద పంచలు అమ్మవారికి సమర్పించిన చీరలను వేలంపాట నిర్వహిస్తామన్నారు ఈ వేలంలో పాల్గొనే వారు రూ1,000 చెల్లించి పాల్గొనాలన్నారు అదే రోజు దేవస్థానం ఆవరణంలో టెంకాయలు అంగడి పెట్టుకునేందుకు నిర్వహించే వేలం పాటలో రూ 50,000వేలు డిపాజిట్ చెల్లించివేలంపాటలోపాల్గొనాలన్నారుఅలాగేకొబ్బరిచిప్పలుపోగు చేసుకునేందుకు నిర్వహించే వేలంపాటకు కూడా రూ 10,000 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారుఈవేలంపాటలోఅధికమొత్తంపాటపాడినపాటాదారు లకు ఏడాదిపాటుటెంకాయఅంగడికొబ్బరిచిప్పలుపోగుచేసుకోవచ్చని తెలిపారు

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఏవీ లక్ష్మీదేవమ్మ..

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పలు కార్యక్రమాలలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఏవి లక్ష్మి దేవమ్మ తనకల్లు మండలం నల్లగుట్లపల్లికి చెందిన కీ, శే లు కొట్టు లక్ష్మన్న, రెడ్డమ్మల కుమార్తె, కొట్టు చంద్ర కుమార్, గిరిధర్ల సోదరి వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం తంబళ్లపల్లి మండలంలోని కోసువారిపల్లి గ్రామం కొప్పల వారి పల్లిలో శివరామ్ నూతనగృహప్రవేశకార్యక్రమంలోపాల్గొన్నారు.కాసేపు తమ అభిమానులతోముచ్చటించారు. తోట గిరిధర్, అంజనప్ప,రాజశేఖర్,బడా అమరేశ్వర్ రెడ్డి,చెన్న కృష్ణ ,మహేష్, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.



వివాహ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ

# బీసీలు ఆత్మ గౌరవంతో తలెత్తుకుని సగర్వంగా ముందుకు సాగాలి

– బిసిల ఐక్యతను చాటిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం – వచ్చే శాసనసభ ఎన్నికల్లో వైకాపాకి బీసీల తడాఖా చూపిద్దాం




**మదనపల్లె,మేజర్ న్యూస్** : తెలుగుదేశం పార్టీ బిసి విభాగం ఆధ్వర్యంలో జరిగిన అఖిల పక్ష%ఖ% రౌండ్ టేబుల్ సమావేశం బిసిల ఐక్యతను చాటిచెప్పింది.శుక్రవారం మదనపల్లి పట్టణం స్థానిక ఎన్వీఆర్ కళ్యాణ మండపం నందు బిసిలకు ప్రభుత్వ నమ్మక ద్రోహంపై కుల సంఘాలు,ప్రజా సంఘాలు,అఖిల పక్షాలతో ఐక్య పోరాటం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి తంబళ్లపల్లి మాజీ శాసన సభ్యులు శంకర్ యాదవ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాజంపేట జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,మాజీ ఎమ్మెల్యే,కదిరి టిడిపి ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్,పార్టీ పరిశీలకులు చంద్రశేఖర్ యాదవ్ విచ్చేయగా రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహాన్ బాషా,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్,జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ రాందాస్ చౌదరి,టిడిపి రాయచోటి ఇంచార్జి ఆర్.రమేష్ కుమార్ రెడ్డి,టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప,తులసీధర్ నాయుడు,జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్,బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, నాదెళ్ల విద్యా సాగర్, యాలగిరి దొర స్వామి నాయుడు,రాటకొండ మధుబాబు,ఆంధ్రప్రదేశ్ వాల్మీకి సంఘం వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు,బెస్త సాధికార సమితి జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ (ముంబై దుర్గా),జిట్టా వెంకటరమణ,వై.జి.సురేంద్ర లు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బిసిల పార్టీ అంటేనే తెలుగు దేశం పార్టీ అని ప్రకటించారు.రానున్న ఎన్నికల్లో బిసిలంతా ఐఖ్యతతో వైకాపాను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.బిసిలు ఆత్మ గౌరవంతో తలెత్తుకు తిరగాలని అది టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుతోనే సాకారం అవుతుందని పేర్కొన్నారు. బిసిలు టిడిపికి పట్టుగోమ్మలన్నారు.బిసి అంటే బ్యాక్ బోన్ అని,ప్రతి పార్లమెంట్ పరిధిలోను ఒక బిసికి అవకాశం ఇచ్చే లక్ష్యంగా అందరి సమస్యలు తెలుసుకొని మ్యానిపేస్టోలో చేర్చి ముందుకు తీసుకెళ్లడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని వెల్లడించారు.వైకాపా ఏర్పాటు చేసిన 56 కార్పొరేషన్లు కేవలం కుర్చిలకే పరిమితం చేసిన చరిత్ర అధికార పార్టీకే దక్కిందని విమర్శలు గుప్పించారు.ఒక్క అవకాశం పేరుతో అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మొండి చేయి చుపారని నిప్పులు చెరిగారు.వైకాపాలో ఒక్క సామాజికవర్గానికేఅన్ని అవకాశాలు ఇచ్చారని,అదే టీడీపిలో మాత్రం బిసిలకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ పదవులు కట్టబెట్టిన గొప్ప చరిత్ర అని అంతే కాకుండా బిసిల భవిష్యత్తు టిడిపితోనే ప్రకటించారు.ఈ కార్యక్రమం లో బిసి సెల్ మదనపల్లి నియోజకవర్గం అధ్యక్షులుముసలికుంట నాగయ్య, రాజంపేట నియోజకవర్గం అధ్యక్షులు వెంకట రమణ,రైల్వే కోడూరు అధ్యక్షులు బొండాలయ్య, పీలేరు అధ్యక్షులు రాజా,కదిరి అధ్యక్షులు కందికుంట్ల ప్రసాద్,పుంగనూరు అధ్యక్షులు జనార్దన్,కురబ సాధికార కన్వినర్ జనార్దన్,సగర సాధికార కన్వినర్ వేణు గోపాల్,వడ్డెర సాధికార కన్వినర్ నారాయణ,రజక కన్వినర్ నరసింహాతో పాటునాగరాజ యాదవ్, శ్రీరాములు,బండి అమర, రామ్మూర్తి, విజయమ్మ, శ్యామలమ్మ, మోహన్ రెడ్డి,షంషీర్,మోడెం నాగరాజు,అడపా సురేంద్ర,హొటల్ శంకర, బాలమాలి శేఖర్ ఏడు నియోజక వర్గాలకు చెందిన టిడిపి, జనసేన పార్టీల బిసి నాయకులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కలికిరి మేజర్ న్యూస్ :** స్థానిక మండలంలోని పల్లవోలు గ్రామపంచాయతీ కస్పా నందు వెలసిన శ్రీ చౌడేశ్వరి మాత దేవాలయం నందు కార్తీక మాసం ప్రత్యేక పూజలు నర్మదా, కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగపరంగా అమెరికాలో ఉండి కూడా అమ్మవారి కృపకు పాత్రలు కావాలనే సదుద్దేశంతో శుక్రవారం ఉదయం 9 గంటలకు అమ్మవారి విగ్రహానికి అభిషేకాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించి పూలతో అలంకరించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. విదేశాలలో ఉండి కూడా భక్తిని చాటాలనే ఈ కార్యక్రమాలు చేస్తున్నట్లు ఎక్కడ వెళ్లిన, ఎటు వెళ్లిన ఇల్లుల పదేవుడైనటువంటి శ్రీ చౌడేశ్వరి దేవి మాత యొక్క అనుగ్రహం పొందాలని, పలువురికిఅన్నదానంచేయాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహి ంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యనిర్వహకులు వెంకటరమణ, పూజారి పోస్టు రాజా, భక్తులు లక్ష్మీనారాయణ, రామానుజులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి ఓటు హక్కు అవసరం

– కాంగ్రెస్ నేత మహమ్మద్ అలీ ఖాన్



**కడప సిటీ మేజర్ న్యూస్ :** దేశంలోని అర్హుడైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు పటాన్ మహమ్మద్ అలీ ఖాన్ పేర్కొన్నారు. కడప నగరంలోని రవీంద్ర నగర్ లో గుల్కన్ మసీదు కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఓటరు అవగాహన నమోదు పరిశీలన కేంద్రాన్ని ఆయన సందర్శించిన అనంతరం మాట్లాడుతూ సదరు కమిటీ వారు ఉచితంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషదాయకం అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు .అలాగే ఓటు హక్కు ఉన్నవారు కూడా తమ ఓటుకు సంబంధించిన పూర్వపరాలు పరిశీలించి అవసరమైన వారు తగు మార్పులు ,చేర్పులు చేసుకోవచ్చున్నారు. స్థానిక ప్రజలే కాకుండా దూరప్రాంతాల నుండి కూడా ఈ ఉచితఓటరుఅవగాహన శిబిరానికి రావడం శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వాలను ప్రజలు ఎన్నుకునే ఆయుధంగా ఓటు ఉపయోగపడు తుందని వివరించారు. ఈ శిబిరంలో తమ ఓటు వివరాలు తగు మార్పులు, చేర్పులను చేసుకోవ చ్చున్నారు. ప్రభుత్వాలను ఎన్నుకునే వజ్రాయుధంగా ఓటును పరిగణించాలన్నారు. ఇక్కడ చేసిన పరిశీలన నమోదును స్థానిక సచివాలయాల్లో బ్లాక్ లెవెల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో ఓటు యొక్కఅధికారికకార్యక్రమం పూర్తవు తుందన్నారు. ఓటర్ల వివరాలు ఎలాంటి సందీప్త ఉన్న అధికారుల దృష్టికి స్వచ్ఛంద కార్యకర్తలు తీసుకువెళ్తారని తెలిపారు.ఈకార్యక్రమంలో గుల్కన్ మసీదు కమిటీ అధ్యక్షుడుచాంద్బాషాన్యాయవాది హలీం స్వచ్ఛంద కార్యకర్తలు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

# అత్యంత వైభవంగా శ్రీభగవాన్ సత్యసాయి బాబా జయంతి

– కన్నుల పండుగలా సాగిన స్వామి వారి ఊరేగింపు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** శ్రీభగవాన్ సత్యసాయిబాబా జయంతి వేడుకలు అనగా గురువారం రాత్రి మదనపల్లి పట్టణంలో శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి జయంతి వేడుకల్లో భాగంగా ఓంకారం, సుప్ర భాతం,నగర కీర్తన,పతాక ఆవిష్కరణ,శ్రీసత్యసాయి సహస్ర నామార్చన, స్వామివారి చిత్రపటం ఊరే గింపు,నారాయణ సేవ,మ హిళలకు చీరలు పురుషులకు పంచే,షర్టులు,భజన కార్యక్రమం,ముఖ్య అతిథులచే ఆధ్యాత్మిక ప్రసంగం,స్వామివారి ఉయ్యాలోత్సవం,మహా మంగళ హారతి,ప్రసాద వియోగం తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయన్నారు. 108 మంది మహిళలకు చీరలు,పదిమంది పురుషులకు షర్టు,పంచెలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.భజన కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నద´న్నారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ గోపికృష్ణ,జ్ఞానోదయ పాఠశాల కరస్పాండెంట్ కామకోటి ప్రసాదరావు హాజరై తమ ప్రసంగాలతో ఆకట్టుకున్నారు.సమితి వారు నిర్వహించిన కార్యక్రమాలను అన్నమయ్య జిల్లా ఆధ్యాత్మిక కో-ఆర్డినేటర్ బందం చంద్ర చదివి వినిపించారు.ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించి,స్వామివారి కృపకు పాత్రులయ్యారు.శ్రీసత్యసాయిబాబా జయంతి వేడుకలలో భాగస్వాములై జయ ప్రదం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.



అందులో నాగమణి స్వామి అసిస్టెంట్ డివిజన్ ఇంజినీర్ విద్యుత్ శాఖ మరియు అసిస్టెంట్ ఇంజనీర్ రఫీ ఆయన కూడా సన్మానించి పీఠాధిపతి తహర్లా ఖాద్రి సన్మానించడం జరిగింది





హజరత్ అలీ మురాద్ సాహెబ్ దర్గా గంధం ఉత్సవాలకు హాజరైన తాలుక సీఐ ,ఎస్ఐ కు దర్గా ముతవల్లి హజరత్ తాహిరుల్లా ఖాదిరి వాళ్లను శాల్వాళ్లతో ఘనంగా సన్మానించడం జరిగింది

